DATE: 25-03-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 264
పేజీలు - 08
వెల: రూ 5/-

శుక్రవారం 25 మార్చి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



విద్యుత్ ఛార్జీలతో ప్రజలకు షాక్
ప్రభుత్వంపై మండిపడ్డ రేవంత్ రెడ్డి 5లో




కరెంట్ ఛార్జీల పెంపు దారుణం
విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలపై అధిక భారం 5లో

## కొనసాగుతున్న రష్యా దాడులు

- ఉక్రెయిన్‌పై బాంబుల వర్షం
- నాటో సాయం కోరిన జెలెన్‌స్కీ
- రష్యాకూ భారీ నష్టమే వాటిల్లినట్లు నాటో అంచనా
- 1035 మంది పౌరులు మృతి చెందినట్లు ఐరాస వెల్లడి



కీవ్,మార్చి24: ఉక్రెయిన్‌పై రష్యా చేపట్టిన సైనికచర్య నెలరోజులకు చేరింది. కీవ్ సహా కొన్ని నగరాల్లో కాల్పులు, ఫిరంగి దాడులు జరుగుతున్నట్లు ఉక్రెయిన్ వర్గాలు తెలిపాయి. కీవ్‌పై రాకెట్ దాడుల్లో రష్యాకు చెందిన ఓ మహిళా పాత్రికేయురాలు చనిపోయినట్లు ప్రకటించాయి. ఖర్కివ్ పరిపాలనా భవనం శిథిలాల నుంచి మరో 24 మృతదేహాలను బయటికి తీసినట్లు సహాయబృందాలు తెలిపాయి. ఈనెల ఒకటిన రష్యా సేనలు జరిపిన రాకెట్ దాడుల్లో ఖర్కివ్ పరిపాలనా భవనం ధ్వంసమైంది. ట్రాస్టియనెట్స్ నగరంలో 2 రోజుల క్రితం భారీ

- మిగతా 2లో



# తెలంగాణ రైతులను అవమానించిన కేంద్రం

- పాడిందే పాటగా పీయూష్ గోయల్ తీరు
- ధాన్యం కొనుగోలు విషయంలో స్పష్టత ఇవ్వని మంత్రి
- ధాన్యం సేకరణపై స్పష్టత ఇవ్వలేక పోయిన పీయూష్
- వడ్లను కొనమంటే రా రైస్ అంటూ తప్పించుకున్న కేంద్రం
- సీఎం కేసీఆర్‌తో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం
- పీయూష్‌తో భేటీ తరవాత మీడియాతో మాట్లాడిన నిరంజన్ రెడ్డి
- కేంద్రమంత్రి కలిసిన టీఆర్ఎస్ మంత్రుల బృందం భేటీ
- పంజాబ్ విధానమే తెలంగాణలోనూ అనుసరిస్తున్నాం
- ఎలాంటి వివక్ష లేకుండా దేశమంతటా బియ్యం సేకరణ
- రైతులను అడ్డం పెట్టుకుని సీఎం కేసీఆర్ రాజకీయం
- రా రైస్ ఎంతిస్తారో ఇప్పటికీ చెప్పడం లేదు
- టీఆర్ఎస్ అబద్దాలు ప్రచారం చేస్తూ రైతులను మోసం చేస్తోంది
- మీడియాతో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఆగ్రహం

న్యూఢిల్లీ,మార్చి24: కేంద్రమంత్రి పాతపాటే పాడి తెలంగాణను మరోమారు మోసం చేశారని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో పండించిన ధాన్యం కొనుగోళ్ల విషయంలో మడపేచీ పెట్టి గతంలో లాగానే సమాధానం ఇచ్చి తప్పించుకున్నారని మండిపడ్డారు. ఇతంటి దౌర్భాగ్య ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. హైదరాబాద్ వెళ్లాక సిఎం కెసిఆర్‌తో చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తామని అన్నారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి ధధాన్యం సేకరణపై చర్చించన తరవాత మంత్రుల బృందం ఢిల్లీలో మీడియాతో మాట్లాడింది. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యాసంగిలో వచ్చే వడ్లను మొత్తం కేంద్రం కొనాల్సిందేనని డిమాండ్ చేశారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కేంద్రంపై తెలంగాణ ప్రభుత్వం వత్తిడి పెంచుతోంది. ఈ నేపథ్యంలోనే కేంద్రమంత్రి పీయూష్‌గోయల్‌తో తెలంగాణ మంత్రులు నిరంజన్‌రెడ్డి, గంగుల కమలాకర్, ప్రశాంత్‌రెడ్డి, పువ్వాడ అజయ్ భేటీ అయ్యారు. కేంద్రం తీరు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని తప్పుబట్టారు. తమది రైతు వ్యతిరేక ప్రభుత్వమని కేంద్రమంత్రి అనడాన్ని తప్పు పట్టారు. తమకన్నా ముందే ఆయన మీడియాతో మాట్లాడడాన్నికూడా తప్పుపట్టారు. 24 గంటల నాణ్యమైన

- మిగతా 2లో

## 28, 29 తేదీల్లో దేశవ్యాప్త సమ్మె

కార్మిక సంఘాల పిలుపు



న్యూఢిల్లీ,మార్చి24: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 28, 29 తేదీల్లో దేశవ్యాప్త సమ్మె చేపట్టనున్నట్టు కేంద్ర కార్మిక సంఘాలు తెలిపాయి. ఈ సమ్మెలో రవాణా, విద్యుత్తు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్.. ఇలా అన్ని రంగాల కార్మికులు పాల్గొంటారని వెల్లడించాయి. కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్ వడ్డీ రేటును 8.5 నుంచి 8.1 శాతానికి తగ్గించిందని, ఇంధన ధరలను ఎడాపెడా పెంచుతున్నదని కార్మిక సంఘాలు విమర్శించాయి. దీని ప్రభావం సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులపై అధికంగా పడుతున్నదని పేర్కొన్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 28, 29 తేదీల్లో దేశవ్యాప్త సమ్మె చేపట్టనున్నట్టు విద్యుత్తు రంగ ఉద్యోగులు ప్రకటించారు.విద్యుత్తు ఉద్యోగులు, ఇంజినీర్ల జాతీయ సమన్వయ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు దిగిన మహిళలు



- పెట్రో ధరలపై భగ్గుమన్న టీఆర్ఎస్
- పలుచోట్ల మోడీ దిష్టిబొమ్మల దహనం
- బీజేపీ, మోడీకి వ్యతిరేకంగా నినదించిన మగువలు
- ఖాళీ గ్యాస్ సిలండర్లతో రోడ్లపై మహిళల నిరసనలు
- రోడ్లపైనే వంటా వార్పుతో ఆందోళనలు
- నిజామాబాద్, సూర్యాపేట, పాలమూరుల్లో భారీ ప్రదర్శనలు
- మోడీకి వ్యతిరేకంగగా మిన్నంటిన నినాదాలు
- తెలంగాణ ఉద్యమం తరవాత రోడ్డెక్కామన్న కవిత
- కేంద్రం తీరుపై ఘాటు విమర్శలు చేసిన ఎమ్మెల్సీ

హైదరాబాద్,మార్చి24: కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్ ధరలను ఇబ్బడి, ముబ్బడిగా పెంచడంపై సామాన్య జనం భగ్గుమంటున్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్న వేళ లకు దిగారు. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధరలు పెంచడంపై ఖాళీ గ్యాస్ సిలండర్లతో రోడ్లపై నిరసనలకు దిగారు. రోడ్లపైనే వంటా వార్పు చేపట్టి తమ ఆందోళనలు కొనసాగించారు. ట్రాక్టర్లకు తాళ్లు కట్టి లాగారు. టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు ఆందోళనలు చేపట్టారు.

- మిగతా 2లో

## జూన్ 12న టెట్, 30న పాలిసెట్

నోటిఫికేషన్ విడుదల చేసిన విద్యాశాఖ

హైదరాబాద్,మార్చి24: రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహణకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఈ నెల 26



నుంచి ఏప్రిల్ 12వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనుండగా.. జూన్ 12న టెట్ నిర్వహించనున్నట్లు విద్యాశాఖ పేర్కొంది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో 80,039 పోస్టుల ను భర్తీ చేయనున్నట్లు ప్రక టించిన విషయం తెలిసిందే.

- మిగతా 2లో

## ప్రతిష్టాత్మక కంపెనీలతో కేటీఆర్ భేటీ

తెలంగాణలో భారీగా పెట్టుబడులను పెట్టనున్న ఫిష్ ఇన్

త్వరలో హైదరాబాద్‌కు మెడికల్ డివైసెస్ తయారీ సంస్థ



హైదరాబాద్,మార్చి24: తెలంగాణాలో భారీగా పెట్టుబడులను ఆకర్షించడంలో మంత్రి కేటీఆర్ బిజీబిజీగా ఉన్నారు. అమెరికా లో పర్యటిస్తున్న మంత్రి కేటీఆర్ ప్రతిష్టాత్మక కంపెనీలతో సమావేశమవుతు న్నారు. తాజాగా ప్రపంచంలోనే అత్యధికంగా తిలాపియా చేపలను ఎగుమతి చేసే ప్రతిష్టాత్మక కంపెనీ ఫిష్ ఇన్ తెలంగాణ లో

- మిగతా 2లో

## ప్రజానాడి




## యోగానంద నరసింహ ఏకాంతోత్సవం

ఘనంగా వేంకటేశ్వర పుష్పయాగం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
ధర్మపురి మార్చి 24 (ప్రజా మంటలు) : నృసింహస్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి చాలా సేపటి వరకునిర్వహించిన శ్రీ లక్ష్మీ సమేత యోగానంద నరసింహుని ఏకాంతోత్సవ వేడుకలు నేత్ర పర్వంగా సాగాయి. స్వామి ఏకాంతోత్సవ సందర్భంగా, మహారాష్ట్ర లోని బిలోలికి చెందిన భక్తులు హర్గుల్ వార్ శంకర్ ప్రతి ఏటి లాగే సమర్పించిన వివిధ పుష్పాలతో ఆకర్షణీయంగా స్వాముల మూల విరాట్టులను అలంకృతుల గావించారు.

- మిగతా 5లో

## కేంద్ర ప్రభుత్వ పని తీరును ఎండగట్టాలి

సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్



ధర్మపురి మార్చి 24 (ప్రజా మంటలు) : ఇష్టా రాజ్యంగా అడ్డగోలుగా ధరల పెంపుతో సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్రప్రభుత్వం తీరును ఎండగట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉందని, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రం ప్రభుత్వం పెట్రో, గ్యాస్, డీజిల్ ధరల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ముఖ్య మంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపును అనుసరించి, ధర్మపురిలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో నియోజక వర్గ స్థాయిలో పలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలో జాతీయ రహదారిపై ఖాళీ సిలిండర్ల ప్రదర్శనలు, వంటావార్పు, ఎడ్ల బండితో ఆటో ను రహదారి వెంట తాళ్లతో లాగడం,

- మిగతా 5లో

# తెలంగాణ రైతులను అవమానించిన కేంద్రం



మొదటిపేజీ తరువాయి..

విద్యుత్ ఇస్తున్నందుకు రైతు వ్యతిరేకులమా?.. రైతుబంధు, సాగునీరు ఇస్తున్నందుకు రైతు వ్యతిరేకులమా?.. పంటలు కొనకుండా ఇబ్బందులు పెడతారా? అని ప్రశ్నించారు. కరోనా సమయంలో పేదలకు 60 కిలోల బియ్యం ఇవ్వాల్సిందేనని తెలిపారు. వరి సాగు తగ్గించాలని తామంటే.. బీజేపీ పెంచాలని చెప్పిందని గుర్తుచేశారు. వడ్లను వడ్లలాగా తీసుకోవాలని అంటే కేంద్రమంత్రి గోయల్ అవహేళనగా మాట్లాడారని తప్పుబట్టారు. బఫర్ స్టాక్ పెట్టుకోవచ్చు కదా అంటే గోయల్ నవ్వుతున్నారని, తెలంగాణ రైతులకు కూడా క్షమాపణ చెప్పేరోజు వస్తుందని నిరంజన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలకు కేంద్రం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం క్షమాపణలు చెప్పే పరిస్థితి వస్తుంది. ఈ పరాభవాన్ని తెలంగాణ ప్రజలు మర్చిపోరని అన్నారు. ఏ అంశంలోనూ నవ్యత్వం లేదు. కేంద్ర ప్రభుత్వానికి వ్యాపారధోరణితో వ్యవహరించడం తప్పితే, సంక్షేమం గురించి ఆలోచించే మనసే లేదు. ముఖ్యమంత్రి ఆలోచించి తదుపరి కార్యాచరణ ఖరారు చేస్తాం. అయితే, ఏది ఏమైనా, రైతుల ప్రయోజనాలను మా ప్రభుత్వం పరిరక్షిస్తుంది. తెలంగాణ రైతులు అధైర్యపడవద్దన్నారు. రైతులు పండించిన వడ్ల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వ తీరు ఏ మాత్రం మారలేదని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వడ్ల కొనుగోలు భాధ్యత కేంద్రానిదే అయినప్పటికీ రాష్ట్రాలపైనే నెడుతున్నారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు చేయాల్సిన కేంద్రం బాధ్యతను రాష్ట్రాలపైకి నెడుతున్నారని, రాష్ట్రమే వడ్లు కొనుగోలు చేయాలంటే ఎలా సాధ్యమని, రాష్ట్రాలకు స్టోరేజీ కోసం ఏం వ్యవస్థ ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఫెడరలిజం అనే మాటకు అర్థం లేకుండా చేస్తోందని, పదేండ్ల క్రితం మోడీ మాట్లాడిన మాటలకు ఈ రోజు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. నాటి యూపీఏ ప్రభుత్వం ఇతర పార్టీల ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలను నిర్లక్ష్యం చేసిందని మోడీ ఆరోపించారని, ఈ రోజు మోడీ సర్కారు కూడా ఎన్డీయే మిత్రపక్షాలు కాని ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు అన్యాయం చేస్తోందని అన్నారు. కేంద్రం తీరు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని అన్నారు. ధాన్యం సేకరణ బాధ్యత కేంద్రానిదే అని, రైతుల నుంచి వడ్లు తీసుకుని మిల్లర్లతో కేంద్రమే బియ్యం పట్టించుకోవాలని ఆయన అన్నారు. కానీ రాష్ట్రాలే వడ్లు కొని కేంద్రానికి బియ్యం ఇవ్వాలని పీయూష్ గోయల్ చెప్పడం విడ్డూరంగా ఉందని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. మార్కెట్ లో అమ్ముడుపోయే ధాన్యమే కొంటామని కేంద్రం చెబుతోందని, ఇదేం నీతి అని ప్రశ్నించారు. కేంద్ర సర్కారులో వ్యాపార కోణం తప్ప రైతు సంక్షేమ కోణం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వచ్చేదే బాయిల్డ్ రైస్ అంటే ఎంతసేపు ఆయన రా రైస్ ఎంతిస్తారో చెప్పాలని అంటారే తప్ప మరో మాట మాట్లాడం లేదని అన్నారు. తెలంగాణ లో ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా యాసంగిలో పండే ధాన్యంలో నూక ఎక్కువగా వస్తుందని అన్నారు. కేంద్రం మంత్రి చెప్పిందే చెప్పి.. మన రాష్ట్ర రైతులను అవమానించేలా మాట్లాడారని అన్నారు. 2022 కల్లా రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన బీజేపీ సర్కారు.. ఇయ్యాల కనీసం రైతులు పండించిన పంటను కొనుగోలు చేయలేని స్థితిలో ఉందన్నారు. చిన్న సన్నకారు రైతులకు పెన్షన్ ఇస్తామని చెప్పారని, కానీ ఆ హామీని నేటికీ అమలు చేయలేదని అన్నారు. అగ్రి చట్టాలను తెచ్చి రైతుల నిరసనలతో వాటిని వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మీడియా సమావేశంలో మంత్రులుతో పాటు ఎంపిలు కూడా పాల్గొన్నారు.

అంతకుముందు పీయూష్ గోయల్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వంపై కేంద్ర ఆహార పౌర సరఫరాలశాఖ మంత్రి పీయూష్ గోయల్ నిప్పులు చెరిగారు. రైతులను అడ్డం పెట్టుకుని సీఎం కేసీఆర్ రాజకీయం చేస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. రా రైస్ ఎగుమతిపై తెలంగాణ ప్రభుత్వం ఎన్నిసార్లు అడిగినా స్పష్టతనివ్వడం లేదని పీయూష్ గోయల్ అన్నారు. పంజాబ్‌లో మాదిరిగానే తెలంగాణలోనూ బియ్యం సేకరణ జరుగుతోంది. అన్ని రాష్ట్రాల మాదిరిగానే రా రైస్ కూడా కొంటాం. రా రైస్ ఎంత ఇస్తారనేదానిపై తెలంగాణ ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంలేదన్నారు. మిగతా రాష్ట్రాలన్నీ స్పష్టతనిచ్చాయి. టీఆర్ఎస్ అబద్ధాలు చెబుతూ రైతులను మోసం చేస్తున్నదని అన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా దేశమంతటా బియ్యం సేకరణ చేస్తోందని పీయూష్ గోయల్ చెప్పారు. అన్ని రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ నుంచి రా రైస్ సేకరణ జరుగుతోందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని ఆయన విమర్శించారు. ఒప్పందం ప్రకారమే ఎఫ్‌సీఐ ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ పట్ల తమకు ఎలాంటి వివక్ష లేదన్నారు. తెలంగాణ నేతలు తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్న కేంద్ర మంత్రి.. ప్రజలను అక్కడి ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. తెలంగాణ రైతులకు బాసటగా ఉంటామని కేంద్ర మంత్రి అన్నారు. తెలంగాణ పట్ల మాకు ఎలాంటి వివక్ష లేదు. తెలంగాణ నేతలు మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. తెలంగాణ ప్రజలను అక్కడి ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోంది.తెలంగాణ రైతులకు బాసటగా ఉంటాం. ముడిబియ్యం సేకరణకు తెలంగాణ సహా అన్ని రాష్ట్రాలతో ఒప్పందం. పంజాబ్‌తో అనుసరిస్తున్న విధానమే తెలంగాణలోనూ అమలు చేస్తాం. పంజాబ్, తెలంగాణ రెండు మాకు సమానమే. ఏపీ 25లక్షల మెట్రిక్ టన్నుల ముడిబియ్యం ఇచ్చింది. కేసీఆర్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం. మోదీ ప్రభుత్వం తెలంగాణ రైతులపై ఎలాంటి వివక్ష చూపడం లేదు. రైతుల పట్ల నేతలు నిజాయితీగా ఉండాలి. కేంద్రం రైతులకు చేయాల్సింది చేస్తుంది. రైతులపై తెలంగాణ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే మీ బాధ్యత నెరవేర్చండి. ముడిబియ్యం సరఫరా చేస్తామని తెలంగాణ లిఖితపూర్వకంగా వెల్లడించింది.

తెలంగాణ అవసరాలు పోగా మిగిలిన ముడిబియ్యం తీసుకునేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. తెలంగాణపై మాకు ఎలాంటి వివక్ష లేదు. పంజాబ్ తరహాలోనే తెలంగాణ నుంచి బియ్యం సేకరణ చేస్తాం. తెలంగాణ రైతులను కొందరు తప్పుదారి పట్టిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నిజాయితీతో వ్యవహరించాలి. తెలంగాణ లిఖితపూర్వకంగా ఇచ్చిన ఒప్పందానికి కట్టుబడి ఉండాలని కేంద్రమంత్రి అన్నారు. ధాన్యం సేకరణపై తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలన్నారు. ఏపీ కూడా 25లక్షల మెట్రిక్ టన్నుల ముడిబియ్యం ఇస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ముడిబియ్యం సప్లై మీద ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఫిబ్రవర 25న అన్ని రాష్ట్రాలను పిలిచి, ఎవరెంత ఇస్తారో అడిగాం. అన్ని రాష్ట్రాలు సమాచారం ఇచ్చినా, తెలంగాణ మాత్రం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. సమాచారం ఇవ్వకుండా రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం. మోదీ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది.

# కొనసాగుతున్న రష్యా దాడులు

మొదటిపేజీ తరువాయి..

అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతంలో ఇంకా మంటలు ఎగిసిపడుతున్నట్లు అక్కడి గవర్నర్ తెలిపారు. రాకెట్ దాడులు, భీకర పోరు వల్ల సహాయ బృందాలు ఘటనా స్థలానికి వెళ్లలేకపోతున్నట్లు చెప్పారు. మరియుపోల్‌లో 15 వేల మంది పౌరులను రష్యా సైన్యం అక్రమంగా తమ దేశానికి తరలించినట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. భాస్వరం బాంబుల దాడి: భాస్వరముతో తయారు చేసిన బాంబులను రష్యా తమపై ప్రయోగిస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. సైనిక పరంగా నాటో సాయం అందించాలని అభ్యర్థించారు. రష్యా పొరుగు దేశాలు ప్రమాదంలో పడ్డాయని స్వీడన్ చట్టసభలో వర్చువల్‌గా చేసిన ప్రసంగంలో జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. ఖేర్సన్ నగరంలో నాటకరంగ సంచాలకుడిని రష్యా సేనలు అపహరించినట్లు ఉక్రెయిన్ సాంస్కృతిక శాఖ ప్రకటించింది. 9 వాహనాల్లో వచ్చిన పుతిన్ సేనలు బలవంతంగా ఆయన్ని ఇంటి నుంచి తీసుకెళ్లినట్లు పేర్కొంది. రాజధాని కీవ్ నగరంలోకి ప్రవేశించే విషయమై ఎలాంటి పురోగతి లేకపోవటంతో కీవ్ వెలుపల 15నుంచి 20 కిలోమీటర్ల మధ్య రష్యా సేనలు రక్షణ స్థావరాలు ఏర్పాటు చేసుకుంటున్నట్లు అమెరికా వర్గాలు తెలిపాయి. ఉక్రెయిన్‌పై సైనిక చర్య మొదలైన నాటి నుంచి ఇప్పటివరకు 7నుంచి 15 వేలమంది రష్యా సైనికులు చనిపోయినట్లు నాటో తెలిపింది. రష్యా దాడుల్లో ఎంత మంది ఉక్రెయిన్ సైనికులు, పౌరులు మరణించారనే విషయం అటు ఉక్రెయిన్‌గాని ఇటు నాటోగాని చెప్పలేదు. కొనసాగుతున్న ఆంక్షలు: రష్యాపై పశ్చిమ దేశాల ఆంక్షల పర్వం కొనసాగుతోంది. మరో 59మంది రష్యాకు చెందిన వ్యక్తులు, సంస్థలతోపాటు బెలారస్‌కు చెందిన మరో ఆరు సంస్థలపై బ్రిటన్ ఆంక్షలు విధించింది. మాస్కో కూడా ప్రతీకార చర్యలకు సిద్ధమవుతోంది. మిత్రదేశాలు కానివారికి సొంత కరెన్సీ రూబుల్ ద్వారా మాత్రమే గ్యాస్ విక్రయించాలని నిర్ణయించింది. ఇప్పటికీ ఉక్రెయిన్ ద్వారా ఐరోపా దేశాలకు సహజ వాయువు సరఫరా చేస్తున్నట్లు రష్యా దిగ్గజ చమురు సంస్థ గాజ్‌ప్రొమ్ తెలిపింది. ఉక్రెయిన్‌లో రష్యా సేనల యుద్ధ నేరాలను గుర్తించినట్లు అమెరికా ప్రకటించింది.

ఉక్రెయిన్‌కు బిలియన్ డాలర్ల మానవతా సాయం: యుద్ధ సంక్షోభిత ఉక్రెయిన్‌లో మానవతా సాయానికి ఒక బిలియన్ డాలర్ల ఆర్థిక తోడ్పాటు అందించడంతోపాటు లక్ష మంది ఉక్రెయిన్ శరణార్థులను దేశంలోకి అనుమతించే ప్రణాళికను అమెరికా ప్రకటించనున్నట్లు సీనియర్ అధికారి తెలిపారు. దీంతోపాటు ఉక్రెయిన్, పొరుగు దేశాల్లో మీడియా స్వేచ్ఛ, మానవ హక్కులకు అండగా నిలిచేందుకు అగ్రరాజ్యం 320 మిలియన్ డాలర్ల నిధులతో 'యూరోపియన్ డెమొక్రటిక్ రెసిలియన్స్ ఇనిషియేటివ్'ను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సైనిక పరంగా నాటో సాయం అందించాలని అభ్యర్థించారు. ఈ యుద్ధంలో రష్యా సైన్యానికి కూడా భారీ నష్టమే వాటిల్లినట్లు నాటో అంచనా వేసింది. ఉక్రెయిన్‌లో రష్యా దాడుల కారణంగా ఇప్పటివరకు 1035 మంది పౌరులు మృతి చెందినట్లు ఐరాస మానవ హక్కుల కార్యాలయం గురువారం వెల్లడించింది. ఇందులో 90 మంది చిన్నారులు ఉన్నారని ఓ ప్రకటనలో తెలిపింది. మరో 1650 మంది గాయాలపాలయ్యారని చెప్పింది. మరియుపోల్ తదితర నగరాల నుంచి ఇంకా పూర్తిస్థాయి నివేదికలు రాని నేపథ్యంలో.. మరణాల సంఖ్య భారీగానే ఉంటుందని అంచనా వేసింది. ఫిరంగులు, మల్టీపుల్ లాంచ్ రాకెట్ వ్యవస్థల ద్వారా భారీ ఎత్తున షెల్లింగ్‌తోపాటు క్షిపణి, వైమానిక దాడుల కారణంగానే ఎక్కువ మంది మరణించారని వెల్లడించింది.

మొదటిపేజీ తరువాయి..

## రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు దిగిన

# మహిళలు

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. పెంచిన ధరలు తగ్గించే వరకు ఉద్యమిస్తామని నినదించారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని చేపట్టిన ధర్నాల్లో మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎద్దేవా చేశారు.. ప్రజా ఉద్యమ నిర్మాణం పటిష్టంగా చేస్తే ఈ కేంద్ర సర్కార్ దిగివస్తుందని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం చేద్దామని ఎమ్మెల్సీ కవిత సూచించారు. బిజెపి,మోదీ హఠావో అంటూ నినాదాలు ఇచ్చారు. పెంచిన ధరలు తగ్గించే వరకు ఉద్యమిస్తామని



పాల్గొన్నారు. ఈ మేరకు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు నిరసనగా సికింద్రాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారి కార్యాలయం వద్ద టీఆర్ఎస్ పార్టీ ధర్నా చేపట్టింది. ధర్నాలో మంత్రులు మహ్మూద్అలీ, తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్సీ కవిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడికి, బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు మిన్నంటాయి. ధర్నాలో కవిత మట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల తరపున బండి సంజయ్ ఢిల్లీ వెళ్లి కొట్లాడాలన్నారు. రాష్ట్ర ప్రజలను రోడ్లపైకి తెచ్చిన ఘనత మోదీ సర్కార్‌కు దక్కుతుందన్నారు. జీడీపీ పెంచమంటే.. కేంద్ర ప్రభుత్వం గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతున్నదని విమర్శించారు. తెలంగాణ రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు 2014లో పెట్రోల్ ధర రూ.60 ఉండేదని, ఆరోజు క్రూడాయిల్ ధర ఇంకా చాలా తక్కువ ఉందని చెప్పారు. ఈ రోజు ముడిచమురు ధర తక్కువ ఉన్నప్పటికీ పెట్రోల్ ధరలు పెంచారని విమర్శించారు. ఆయిల్ సబ్సిడీలు ఎత్తివేసి రూ.23 లక్షల కోట్లు కూడబెట్టుకున్నారని తెలిపారు. డ్వాక్రా మహిళలు, రైతులకు ఒక్క రూపాయి రుణమాఫీ చేయలేదు కానీ.. రూ.11 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలు మాఫీ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజా ఉద్యమాలకు మోదీ ప్రభుత్వం లొంగక తప్పదన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో మనల్ని రోడ్లపైకి తీసుకువచ్చిందని ఎమ్మెల్సీ కవిత విరుచుకుపడ్డారు. తెలంగాణ ప్రజలను రోడ్లపైకి తీసుకువచ్చిన ఘనత మోడీ సర్కార్‌కు దక్కుతుందన్నారు. తెలంగాణ లో రైతులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. బీజేపీ నేతలు అనేక మాటలు చెబుతున్నారని... ధాన్యం సేకరణపై మాత్రం మాట్లాడ్డం లేదని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమం తర్వాత ఇదే మొదటిసారి మళ్ళీ మనం రోడ్లు ఎక్కడం అని తెలిపారు. బీజేపీ నేతలు అనేక మాటలు చెబుతున్నారు.. కానీ, ధాన్యం సేకరణ పై మాత్రం మాట్లాడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద, పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ బండి సంజయ్‌పై మండిపడ్డ ఆమె.. వాళ్లను, వీళ్లను జైలులో పెట్టిస్తా అంటాడు.. దమ్ము ఉంటే కేంద్రం నుంచి సిలిండర్ పై తెలంగాణకు సబ్సిడీపై ప్రత్యేక ప్యాకేజి ఇప్పించాలని సూచించారు.. పేద ప్రజలకు మోడి సర్కార్ ఏమి చేయలేదని విమర్శించిన కవిత.. పెద్ద పెద్ద వాళ్లకు రుణమాఫీ చేసింది మోడీ సర్కార్ అని.. అంబానీ, ఆదానీలకు, దేశం విడిచివెళ్లిన విజయ్ మాల్యాకు మాత్రమే రుణమాఫీ జరిగిందంటూ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగగాల గణేశ్ అన్నారు. నిజామబాద్ టౌన్‌లో మోడీ డౌన్ డౌన్ నినాదాలు మార్మోగాయి. పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలపై మహిళలు తిరుగుబావుటా ఎగుర వేశారు. దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విధానాలపై సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు నారీ లోకం పెద్ద ఎత్తున స్పందించింది. ప్రధాని మోదీ డౌన్ డౌన్ ..కేంద్ర ప్రభుత్వ విధానాలు నశించాలి.. పెరిగిన గ్యాస్,డీజిల్ ధరలు తగ్గించాలనే ఆడబిడ్డల నినాదాలతో సూర్యాపేట పట్టణం మార్మోగింది. జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి క్యాంప్ కార్యాలయం నుంచి మొదలైన మహిళల నిరసన ప్రదర్శన.. శంకర్ విలాస్,యంజి రోడ్, తెలంగాణా తల్లి విగ్రహం మీదుగా కొత్త బస్ స్టాండ్ కు చేరుకుంది. భారీ ఎత్తున తరలివచ్చిన మహిళలు ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన చేపట్టారు. ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన చార్జీలను తగ్గించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్.. పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలపై వెరైటీగా నిరసన తెలిపారు. రోడ్లపై సైకిల్ తొక్కుతూ ఎమ్మెల్యే తన నిరసన వ్యక్తం చేశారు. సైకిల్ పై వెళ్తున్న ఎమ్మెల్యేను పలువురు కార్యకర్తలు, అభిమానులు బైక్ పై వస్తూ ఫాలో అయ్యారు. దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. దాదాపు ఐదు నెలల తర్వాత చమురు సంస్థలు ధరలను పెంచాయి. పెరిగిన ధరలు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. తెలంగాణలో లీటర్ పెట్రోల్‌పై 90పైసలు, డీజిల్‌పై 87పైసలు పెంచారు. దీంతో హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ రూ.109.10, డీజిల్ రూ95.40పైసలకు చేరింది. పెరిగిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పార్లమెంట్. అసెంబ్లీలో కూడా పలు పార్టీ నేతలు కేంద్రం తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతున్నది. పెంచిన రేట్లను వెంటనే తగ్గించాలని ఎన్నారై టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం డిమాంచ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డగోలుగా పెంచుతున్న గ్యాస్, పెట్రోల్ ధరలకు నిరసనగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆధ్వర్యంలో రాంనగర్ చౌరస్తాలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో అనిల్ కూర్మాచలం పాల్గొన్నారు.

## జూన్ 12న టెట్, 30న పాలిసెట్

ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు, అధికారులు సమీక్షించి వీలైనంత ఉద్యోగాలకు అనుమతులు ఇవ్వాలని సీఎం శాసన సభలో ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు మంత్రి హరీశ్‌రావు ఆయా శాఖల అధికారులతో పలు దఫాలుగా చర్చించారు. మొత్తం 80,039 పోస్టులకు తొలి విడుత 30,453 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ బుధవారం అనుమతులు జారీ చేసింది. ఈ మేరకు శాఖల వారీగా ఉద్యోగ నియామకాలకు అనుమతిస్తూ జీవోలు విడుదలయ్యాయి. గ్రూప్-1, హోంశాఖ, జైళ్లు, రవాణాశాఖలు, వైద్య, ఆరోగ్యశాఖల్లోని పోస్టులతో పాటు, ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణకు సైతం ఆర్థిక శాఖ ఆదేశాలు ఇచ్చింది. ఈ క్రమంలోనే విద్యాశాఖ టెట్ నిర్వహణ కోసం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇక టెట్ పరీక్షను జూన్ 12న నిర్వహించనున్నట్లు తెలంగాణ విద్యాశాఖ తెల్పింది. పాఠశాల విద్యాశాఖలో ఖాళీగా ఉన్న 13,086 పోస్టుల్లో 10,000లవరకు టీచర్ పోస్టులు న్నాయి. వీటిల్లో 6,700ల వరకు ఎస్జీటీ ఉపాధ్యాయ కొలువులు (ఆదర్శ పాఠశాలల్లోని ఖాళీలను కూడా కలుపుకుంటే 11,000ల వరకు ఉండొచ్చని అంచనా) ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఐతే టీచర్ నియామకాలకు ముందు నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను సాధ్యమైనంత త్వరగా నిర్వహించాలని విద్యాశాఖ భావిస్తోంది. ప్రత్యేక తెలంగాణలో టెట్ నిర్వహించడం ఇది మూడోసారి. గతంలో 2016 మే, 2017 జులైలో ఈ పరీక్ష నిర్వహించారు. ఈ ఏడాది టెట్‌లో బీఈడీ అభ్యర్థులకు మరో సదావకాశాన్ని కల్పిస్తూ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అందేంటంటే.. ఇప్పటివరకు బీఈడీ అభ్యర్థులు 6 - 10 తరగతులు బోధించేందుకు మాత్రమే అర్హులు. అందుకు టెట్‌లో పేపర్-2 రాసేవారు. ఇక నుంచి వారు 1 - 5 తరగతులకు బోధించేందుకు ఎస్జీటీలుగా నియమితులు కావొచ్చు. అంటే వారు టెట్‌లో పేపర్ 1 రాయవచ్చు. కాకపోతే ఉద్యోగంలో చేరిన రెండేళ్లలోపు ప్రాథమిక విద్య బోధనలో 6 నెలల బ్రిడ్జి కోర్సు పూర్తి చేయాలి. ఇప్పటివరకు పేపర్-1కు కేవలం డీఈడీ వారు మాత్రమే అర్హులుగా ఉండేవారు. అంతేకాదు.. ఒకసారి టెట్‌లో అర్హత సాధిస్తే ఆ ధ్రువపత్రానికి ఇప్పటివరకు 7 ఏళ్ల కాలపరిమితి ఉండేది. గడువు ముగిశాక మళ్లీ టెట్ రాసుకోవాల్సిందే. ఐతే అందుకు భిన్నంగా ఒకసారి టెట్‌లో అర్హత సాధిస్తే జీవితాంతం విలువ ఉండేలా మార్పు చేయాలని ఎన్‌సీటీఈ రెండేళ్ల క్రితమే నిర్ణయించింది. తెలంగాణ పాలిసెట్ నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 30న పాలిసెట్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు బోర్డు తెలిపింది. ఏప్రిల్ రెండోవారం నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొంది. జూన్ 4వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పింది. రూ.100 ఆలస్య రుసుముతో జూన్ 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు బోర్డు తెలిపింది. పరీక్ష జరిగిన 12 రోజుల తర్వాత ఫలితాలను ప్రకటించనున్నట్లు పేర్కొంది.

## ప్రతిష్టాత్మక కంపెనీలతో

# కేటీఆర్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

భారీగా పెట్టుబడులను పెట్టనుంది. ఈరోజు అమెరికాలో మంత్రి కేటీఆరే తో చైర్మన్, సిఇఓ మనీష్ కుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో 1000 కోట్ల రూపాయలతో పూర్తిస్థాయి ఇంటిగ్రేటెడ్ ఫ్రెష్ వాటర్ ఫిష్ కల్చర్ సిస్టం ని డెవలప్ చేసేందుకు కంపెనీ నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. తెలంగాణలోని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరు రిజర్వాయర్ వద్ద ఈ మేరకు కంపెనీ తన కార్యకలాపాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ప్రారంభించనుంది. ఫిష్ ఇన్ కంపెనీ చేపల ఉత్పత్తిలో హ్యాచరీలు, దాణా తయారీ, కేజ్ కల్చర్, ఫిష్ ప్రాసెసింగ్ , ఎగుమతుల వంటి అనేక విభాగాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తామని కంపెనీ సీఈఓ మనీష్ కుమార్ తెలిపారు. కంపెనీ పూర్తిస్థాయి కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత సుమారు 85 వేల మెట్రిక్ టన్నుల చేపలను ప్రతి సంవత్సరం రాష్ట్రం నుంచి ఎగుమతి చేసే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో భారీ పెట్టుబడిని పెట్టనున్న ఫిష్ ఇన్ కంపెనీకి మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ పెట్టుబడి తో రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ కి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నైపుణ్యం అంది వస్తుందన్న ఆశాభావాన్ని



మంత్రి కేటీఆర్ వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడి ద్వారా సుమారు 5,000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ కంపెనీలో తెలంగాణ యువతకు ముఖ్యంగా మత్స్య పరిశ్రమ పై ఆధారపడిన వారికి, మిడ్ మానేరు నిర్వాసితులకు ప్రాధాన్యత ఇవ్వాలని కంపెనీకి సూచించారు. చేపల పెంపకానికి సంబంధించి ఇప్పటికే వారి వద్ద ఉన్న నైపుణ్యాన్ని కంపెనీ ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కేటీఆర్ కంపెనీ సీఈవో మనీష్ కి సూచించారు. ప్రపంచ ప్రఖ్యాత మెడికల్ డివైసెస్ తయారీ కంపెనీ కన్‌ఫ్లూయెంట్ మెడికల్ కంపెనీ హైదరాబాద్‌లో తన యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. పైలట్ ప్రాతిపదికన ఒక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నది. ఏడాదిలో భారీగా విస్తరించాలని ప్రణాళికలు రూపొందించింది. అమెరికాలో మంత్రి కేటీఆర్‌తో సమావేశమైన కంపెనీ చైర్మన్, సీఈవో డీన్ షావర్ ఈ మేరకు ప్రకటించారు. భారతదేశానికి తొలిసారిగా అత్యంత అధునాతన టెక్నాలజీ ని తీసుకురావాలన్న లక్ష్యంతో హైదరాబాద్ నగరాన్ని తమ గమ్యస్థానంగా ఎంచుకున్నామని, భవిష్యత్తులో తమ కంపెనీని భారీగా విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నామని చెప్పారు. త్వరలోనే తమ కంపెనీ బయోమెడికల్ టెక్స్‌టైల్ సేవలకు సంబంధించి విధివిధానాలను ప్రకటిస్తామని తెలిపారు. తమ తయారీ యూనిట్ ఏర్పాటు కోసం హైదరాబాద్ నగరాన్ని ఎంచుకున్న కన్‌ఫ్లూయెంట్ మెడికల్ టెక్నాలజీ సంస్థకు మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తరఫున తయారీ యూనిట్ ఏర్పాటుకు సంబంధించి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. భవిష్యత్తులో సంస్థతో తెలంగాణ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పని చేద్దామని మంత్రి కేటీఆర్ అన్నారు. కాగా, కన్‌ఫ్లూయెంట్ సంస్థ.. నింతోల్ ఉత్పత్తుల తయారీ కోసం అగ్రశ్రేణి సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్‌కు తీసుకురానుంది. దీంతో దేశంలో ఈ స్థాయి టెక్నాలజీతో ఉత్పత్తులను తయారు చేసే మొదటి కంపెనీగా కన్‌ఫ్లోయంట్ మెడికల్ నిలవనున్నది. దేశంలోని మెడికల్ డివైసెస్ తయారీ కంపెనీలకు తన ఉత్పత్తుల ఆధారంగా సేవలను అందించనుంది. హైదరాబాద్‌లో స్థాపించబోయే తన తయారీ యూనిట్ ద్వారా భారతదేశంతో పాటు ఆసియాలోని సంస్థలకు తమ ఉత్పత్తులను సరఫరా చేయనున్నది.

## బ్యాంకులకు నాలుగురోజుల వరుస సెలవులు

న్యూఢిల్లీ,మార్చి24: బ్యాంకులకు వరుసగా నాలుగు రోజులు సెలవులు రానున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మార్చి 28, 29 తేదీల్లో దేశ వ్యాప్త సమ్మెకు పలు బ్యాంకు యూనియన్లు పిలుపునిచ్చాయి. ఈవారంలో 26న నాలుగో శనివారం , ఆదివారం (27)తో కలిపి నాలుగురోజులు సెలవులు రానున్నాయి. ఏప్రిల్‌కు సంబంధించిన బ్యాంకు సెలవుల జాబితాను ఆర్‌బిఐ విడుదల చేసింది. ఈ నెలలో మొత్తం 15 రోజులు బ్యాంకులకు సెలవులురానున్నాయి. వచ్చే 6 రోజుల్లో4 రోజులు బ్యాంకులు పనిచేయవు. మార్చి 26 నుంచి ఏప్రిల్ 5 మధ్య బ్యాంకులు నాలుగు రోజులే పని చేస్తాయి. ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్లు మార్చి 28-29 తేదీలలో రెండు రోజుల సమ్మెను ప్రకటించాయి. సమ్మె కారణంగా బ్యాంకింగ్ సేవలు ప్రభావితం కావచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో నాలుగు రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేట్ పరం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా ఈ సమ్మె జరుగుతోంది. ఎస్‌బీఐ తమ శాఖలు, కార్యాలయాల్లో పనులను సాధారణీకరించేందుకు ప్రయత్నిస్తామని, అయితే సమ్మె కారణంగా ఇక్కడి పనులపై కొంత మేర ప్రభావం పడవచ్చని పేర్కొంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్ని ప్రైవేటీకరణను ఆపడం, మొండి బకాయిల్ని రికవరీ చేయడం, బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచడం, కస్టమర్లపై భారీ సర్వీస్ ఛార్జీలు తొలగించడం, ఐదు రోజుల పనిదినాలు, చైల్డ్ కేర్ లీవ్స్, నేషనల్ పెన్షన్ సిస్టమ్‌ను తొలగించడం, పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయడం, డియర్‌నెస్ అలవెన్స్‌లో క్రమరాహిత్యాన్ని తొలగించడం లాంటి ఉన్నాయి. బ్యాంకులు సమ్మెలో ఉన్నప్పుడు ఖాతాదారులకు బ్యాంకు బ్రాంచ్‌లో లభించే సేవలకు అంతరాయం కలుగుతుంది.



# ప్రజామంటలు వార్తకు ఎఫెక్ట్

## భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మత్తులు

**కోరుట్ల టౌన్ మార్చి 24 (ప్రజామంటలు):** పట్టణంలోని ప్రకాశం రోడ్ లో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కావడంతో వృథాగా పోతున్న తాగునీటి సమస్యపై ప్రజామంటలు ప్రచురించిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. నిత్యం జనావాసంతో రద్దీగా ఉండే కేశవ హాస్పిటల్ ముందు పైప్ లైన్ లీక్ అవ్వడంతో ప్రజలు నాన అవస్థలు పడుతున్నారంటూ వచ్చిన కథనానికి స్పందించిన మున్సిపల్ ఏ.ఈ. తమ సిబ్బందితో పైప్ లైన్ మరమ్మత్తులు చేపట్టి పైప్ లైన్ లీకేజీ సమస్యను అరికట్టారు.

# పన్ను చెల్లించని యజమాని

## ఇంటి ముందు చెత్త పోసిన మున్సిపల్ సిబ్బంది

**జగిత్యాల మార్చ్ 24(ప్రజా మంటలు):** అధిక మొత్తం పన్నుకట్టవలసి ఉండి చెల్లించనందున జగిత్యాల పట్టణంలోని 28 వార్డులో మున్సిపల్ ట్రాక్టర్ తో పన్ను చెల్లించని యజమాని ఇంటి ముందు చెత్తవేసిన మున్సిపల్ కార్మికులు. దీంతో



ఆగ్రహం చెందిన ఇంటి యజమాని మున్సిపల్ కార్మికులతో ఇంటి యజమాని వాగ్వాధానికి దిగినాడు. సంఘటన స్థలానికి చేరుకున్న మున్సిపల్ అధికారులు, ఇంటి యజమానితో చర్చించి శాంతింప చేసారు. బకాయలు చెల్లించగలనని ఒప్పించారు.

# యాసంగి వరి ధాన్యం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**జనగామ మార్చి 24 (ప్రజామంటలు):** యాసంగిలో వచ్చే వరి ధాన్యం ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో సిఎం పదవికి కెసిఆర్ రాజీనామా చేయాలని బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు దశ మంత్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఈ యాసంగిలో వచ్చే వరి ధాన్యము



ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని, లేని యెడల సిఎం పదవికి రాజీనామా చేసి గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు భారతీయ జనతా పార్టీ రైతులకు అండగా ఉండి పోరాటం చేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రైతులపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రానున్న రోజుల్లో రైతు వ్యతిరేక కేసీఆర్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి వేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు పవన్ శర్మ, జిల్లా నాయకులు కొంతం శ్రీనివాస్, పెద్దోజు జగదీష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మహిపాల్, జంగ బాలయ్య, క్రాంతి పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్, పెట్రోల్

# ధరలు వెంటనే తగ్గించాలి

### - ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**కరీంనగర్ రూరల్ మార్చి 24 ( ప్రజామంటలు):** మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో మనకొండూర్ నియోజకవర్గము తిమ్మాపూర్ మండలం అలుగునూర్ గ్రామ చౌరస్తాలో బీజేపీ కేంద్రప్రభుత్వం ,మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ ,గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి.

పేదలపై భారం మోపిన కేంద్ర ప్రభుత్వం మొండివైఖరి నశించాలి. మోడీ సర్కార్ తెలంగాణలో పండిన ప్రతి వడ్లగింజను కొనాల్సిందే రైతుల పై కక్ష సాధిస్తున్న మోడీ సర్కార్‌కు రైతులు తగిన గుణపాఠం చెప్పాలి అన్నారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలుక అనిత ఆంజనేయులు, నియోజకవర్గ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీలు సర్పంచులు ఎంపీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు డైరెక్టర్లు సింగిల్విండో చైర్మన్ డైరెక్టర్లు వివిధ ప్రజా ప్రతినిధులు, మహిళలు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్యాస్, పెట్రోల్ ధరల పెంపుపై నగర కాంగ్రెస్,

# మహిళా కాంగ్రెస్ వినూత్న నిరసన

**కరీంనగర్ మార్చి 24 (ప్రజామంటలు):** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తోందని, పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే ఉప సంహరించుకోవాలని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.



గురువారం పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నగర కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు రిక్షా నడుపుతూ, మహిళా నాయకురాళ్లు కట్టెల మోపుతో, ఖాళీ సిలిండర్లతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి మాట్లాడుతూ.... దేశ వ్యాప్తంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం 5 రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అమాంతం పెంచేసి సగటు జీవి బ్రతకడం కష్టతరం చేసిందని మండిపడ్డారు. అంతర్జాతీయ మార్కెట్ లో క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయని పత్రికల్లో, మీడియా లో చూస్తున్నాము, రష్యా నుండి తక్కువ ధరకు లక్షల బ్యారెల్ల ఆయిల్ కొనుగోలు చేస్తే, తక్కువ ధరలకు ఇవ్వాల్సిందిపోయి, అధిక ధరలకు పెట్రోల్, డీజిల్ ను ఎందుకు విక్రయిస్తున్నారో దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2004 నుండి 2014 వరకు యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ. 369 ఉన్న గ్యాస్ ధర ఇపుడు పెంచిన 50 రూపాయలతో వేయి రూపాయల పై చిలుకు దాటిందని ఇది బిజెపి ప్రభుత్వానికి సిగ్గు చేటన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు గ్యాస్ కొనుక్కోని వంట చేసుకుని పరిస్థితులు లేవని దుయ్యబట్టారు. దేశంలోని పలు రాష్ట్రాలు పెట్రోల్ మరియు డీజిల్ ధరల్లో రాష్ట్ర పన్నులు 2 రూపాయల నుండి 8 వరకు తగ్గిస్తే, తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మాత్రం పన్ను మినహాయింపు ఇవ్వకుండా పేద ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించకపోతే ఆభారం రవాణ చేసే నిత్యావసర సరకుల ధరలపై పడి సామాన్యుడి జీవనం, ఆర్థిక బారం కానుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికయినా బీజేపీ,టిఆర్ఎస్ ప్రభుత్వాలు పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని లేని పక్షములో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని కోమటిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమద్ నవాబ్, యండి తాజ్, పులి ఆంజనేయులు, కర్ర సత్యప్రసన్న రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రెహమాన్, లింగంపెల్లి బాబు, మామిడి సత్యనారాయణ రెడ్డి, గడ్డం విలస్ రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, నిహాల్, యనమల మంజుల, ఖమరుద్దీన్, ఏగ్రా, దన్న సింగ్, దీకొండ శేఖర్, రోళ్ల సతీష్, జీడి రమేష్, అజ్మత్, జీలకర్ర రమేష్, ముక్క భాస్కర్, శబానా మహమ్మద్, నదీమ్, శహింషా, చాంద్, రామిడి తిరుపతి, ఎం.రాంరెడ్డి, సాయికిరణ్, సర్వర్ ఖాన్, ఆమెర్ పాల్గొన్నారు.

## ఎంపీ బండి సంజయ్ కృషితోనే

# శాతవాహనకు 12 బి హోదా

### మోడీ, కేంద్ర మంత్రి, ఎంపీ బండి చిత్రపటాలకు పాలాభిషేకం

**కరీంనగర్ మార్చి 24 (ప్రజామంటలు):** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ విశేష కృషి ఫలితం తోనే శాతవాహన వర్శిటీకి 12-బి హోదా లభించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీకి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)12 బి హోదాను మంజూరు చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, హోదా ఏర్పాటుకు విశేష కృషి చేసిన బిజెపి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ లకు బిజెపి జిల్లా శాఖ ధన్యవాదాలు తెలుపుతూ కరీంనగర్లోని తెలంగాణ చౌక్లో వారి చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు కృష్ణా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలు ఉన్నట్లుగానే శాతవాహనకు కూడా 12 బి హోదా కల్పించాలని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పలుమార్లు యూజీసీకి చేసిన విజ్ఞప్తుల ఫలితంతోనే హోదా లభించిందన్నారు. విశ్వవిద్యాలయాలకు స్వయం ప్రతిపత్తి ఉంటుందనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించచడం లేదని, దీనివల్ల భవిష్యత్తులో విశ్వవిద్యాలయాల పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యే పరిస్థితి ఏర్పడడంతో, ఎంపీ బండి సంజయ్ కుమార్ఈ సమస్యపై దృష్టి సారించి, యుజిసి కి శాతవాహన యూనివర్సిటీ ఇబ్బందులను ,సమస్యలను ఇక్కడి పూర్తి పరిస్థితిని వివరించి ఖచ్చితంగా హోదాను అందించాలని కోరడం జరిగిందన్నారు. 12-బి హోదాతో శాతవాహన యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు, ఇబ్బందులన్నీ తొలగిపోతాయని, ముఖ్యంగా యుజిసి నిధులకు మార్గం సుగమమైందని చెప్పారు. అలాగే శాతవాహన యూనివర్సిటీ కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం పొందేందుకు న్యాక్ మరియు ఎన్ఐఆర్ఎఫ్ సహాయంతో అకాడమిక్ ఎక్సలెన్స్‌ను బలోపేతం చేయ



డానికి అర్హత పొందిందన్నారు. శాతవాహన వర్శిటీనీ అన్ని విధాలా బలోపేతం చేయాలనే సంకల్పంతో ఎంపీ బండి సంజయ్ కుమార్ కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో యూనివర్సిటీ విద్యార్థినీ విద్యార్థుల కోసం మరింత తోడ్పాటు అందించడానికి ఎంపీ తగిన సంకల్పంతో ఉన్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా అధికార ప్రతినిధులు జాన పట్ల స్వామి, బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యాలయ కార్యదర్శి మాడుగుల ప్రవీణ్ కుమార్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి బండారి గాయత్రి, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, కచ్చు రవి, బండ రమణారెడ్డి, అనూప్, జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, అవుదుర్తి శ్రీనివాస్, పుప్పాల రఘు, నాంపల్లి శ్రీనివాస్, రతన్, నరెడ్ల ప్రవీణ్ రెడ్డి, కోల అశోక్, మామిడి రమేష్, పురమల ప్రసాద్, ఎలుక అభి పాల్గొన్నారు.

## మంచుప్పుల దళితుల అరెస్ట్‌పై

# డిసిపిని కలిసిన ప్రజాసంఘాల నేతలు

**జనగామ మార్చి 24 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తి మండలం మంచుప్పుల దళితులను పాలకుర్తి పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి నిర్బంధించడం పై గురువారం జనగామ డిసిపి సీతారాములను ప్రజాసంఘాల నేతలు



కలిశారు. పాలకుర్తి ఎస్.ఐ. వంశీ కృష్ణ ఓవర్ యాక్షన్ చేస్తూ దళితులను నానా ఇబ్బందులు పెడుతున్న తీరును ప్రజాసంఘాల నేతలు డీసీపీ కి వివరించారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు డీసీపీ ని కలిసిన అనంతరం మాట్లాడుతూ ప్రగతి భవన్ ముట్టడి అనే తప్పుడు సమాచారంతో పాలకుర్తి ఎస్ ఐ ఓవర్ యాక్షన్ చేస్తూ దళితులను నానా ఇబ్బందులకు గురుచేశాడని విమర్శించారు. బుధవారం ఉదయం 11 గంటలకు అకారణంగా 8 మందిని అరెస్ట్ చేసి రాత్రంతా ఒక గదిలో నిర్బంధించారని, ఫోన్లు గుంజుకొని ఇబ్బంది పెట్టారని విమర్శించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రోద్బలంతో దళితులపై పోలీసులు ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారని చెప్పారు. శాంతియుతంగా నిరాహార దీక్షలు చేస్తున్న ఎనిమిది మంది దళితులను అక్రమంగా అరెస్ట్ చేసి నిర్బంధించారని చెప్పారు. డీసీపీ సీతారాములు మాట్లాడుతూ పాలకుర్తి ఎస్ఐతో ఫోన్ మాట్లాడి వారిని వదిలిపెట్టారు. భవిష్యత్ 24 గంటలు స్టేషన్‌లో ఉంచుకోబోమని హామీ ఇచ్చారు. డీసీపీకి ప్రజాసంఘాల నేతలు దన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమములో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం కనకారెడ్డి, ప్రముఖ న్యాయవాది ఎం.డి. సాధిక్ అలీ కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ ,బి ఎస్ పి నియోజక వర్గ ఇంఛార్జ్ జేరిపోతుల కుమార్,తుర్కపల్లి కుమార్, తెలంగాణ నవసమాజ్ పార్టీ అధ్యక్షులు యసారపు కరుణాకర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గిరిమల్ల రాజు, సీఐటీయూ జిల్లాధ్యక్షకార్యదర్శులు బొట్ల శ్రీనివాస్ రాపర్తి రాజు, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఇర్రి అహల్య,ఎన్ పీ ఆర్ డి జిల్లా కార్యదర్శి బిట్ల గణేష్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు చందు నాయక్ సురేష్ నాయక్, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షులు ధర్మభిక్షం, జిల్లా ఉపాధ్యక్షుడు దడిగే సందీప్, సీఐటీయూ జిల్లా కోశాధికారి జోగు ప్రకాష్, నాయకులు, కళ్యాణ లింగం, రైతు సంఘం జిల్లా నాయకులు ఆర్ మిట్యానాయక్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు గంగాపురం మహేందర్, డివైఎఫ్ఐ నాయకులు వినోద్ అవాజ్ సంఘం నాయకులు ఎండి మునీర్,కేవీపీఎస్ నాయకులు గడ్డం యాదగిరి, మబ్బు ఉప్పలయ్య సిరిగిరి పోచయ్య, కిష్టయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

## టీబి వ్యాధి నిర్మూలన అవగాహన ర్యాలీ

# ప్రారంభించిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్

**జగిత్యాల మార్చి 24 (ప్రజామంటలు):** ప్రపంచ టి.బి దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టిబి వ్యాధి నిర్మూలనకై నిర్వహించిన ర్యాలీ ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్, అనంతరం ర్యాలీ గా బయల్దేరి జిల్లా టి.హబ్ సెంటర్ ని సందర్శించి మెడికల్ మరియు పారా మెడికల్ స్టాఫ్, నర్సులకు తెలంగాణ ప్రభుత్వం టి.హబ్ ద్వారా డయాగ్నొస్టిక్ సెంటర్ ఏర్పాటు చేసి అందిస్తున్న సేవల గూర్చి ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీదర్,డిప్యూటీ జిల్లావైద్యాధికారి జైపాల్ రెడ్డి,



డా.శ్రీనివాస్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,యూత్ అధ్యక్షుడు కత్రోజ్ గిరి, పార్టీ కార్మిక విభాగం శెట్టి శ్రీనివాస్, కౌన్సిలర్ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీసు కార్యాలయ సముదాయ భవనాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ సింధు శర్మ

**జగిత్యాల మార్చ్ 24 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ అవరణంలో నిర్మాణంలో ఉన్న పోలీసు కార్యాలయ సముదాయ భవనాల నిర్మాణం పనులు,ఎస్పీ క్యాంప్ ఆఫీస్ మరియు ఎస్పీ రెసిడెన్షియల్, ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ పనులను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....జిల్లా నూతనపోలీసు కార్యాలయ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ బోర్డు అధికారులను మరియు కాంట్రాక్టర్ ను అదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ప్లాన్ ప్రకారం మాత్రమే నిర్మాణ పనులు జరగాలని సూచించారు. జిల్లా పోలీసునూతన కార్యాలయ భవనాల నిర్మాణం పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు సేవలు అందించేందుకు భవనాలను తొందరగా అందుబాటులోకి తీసుకరావాలని ఇప్పటివరకు జరిగిన నిర్మాణ పనులు సంతృపికరంగా ఉన్నాయని మిగిలిన వాటిని కూడా త్వరగా పూర్తిచేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రూపేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్, కాంట్రాక్టర్లు సుదర్శన్, మల్లారెడ్డి, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు మల్లేశం, కృష్ణ పాల్గొన్నారు.

# కవులు అధ్యయనం చేస్తేనే నిలబడుతారు

### - డాక్టర్ రామచంద్ర మౌళి పిలుపు

**హన్మకొండ మార్చి 24 (ప్రజామంటలు):** నవతరం కవులు సాహిత్యంలో నూతన దోరణులు, కాల్పనిక రీతులను నిరంతరం అధ్యయనం చేస్తేనే సాహిత్యంలో కవులుగా పది కాలాల పాటు నిలబడుతారని ప్రొఫెసర్ రామచంద్ర మౌళి అన్నారు. బుధవారం హన్మకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజీలో తాటిపాముల రమేష్ రాసిన "వెలుగుపూలు" కవితా సంపుటి రామచంద్ర మౌళి ఆవిష్కరణ చేసి ప్రసంగించారు. సభకు ప్రొఫెసర్ బన్న ఐలయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా చంద్రమౌళి ప్రసంగించారు. అధ్యయనం లేకుండా చేసే కవిత్వం కొంతకాలం తర్వాత విలువలేకుండా పోతుందన్నారు. ప్రొఫెసర్ బన్న ఐలయ్య మాట్లాడుతూ....



తాటిపాముల రమేష్ కవిత లో ఆయన జీవితం ఉందన్నారు. సమాజంలో కవి కష్టజీవుల వైపు నిలబడిరాయాలని కోరారు. వెలుగుపూలు కవిత్వం చెమట జీవుల పక్షం నిలుస్తుందని చెప్పారు. డాక్టర్ కర్ర సదాశివ పుస్తకం సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో వరసం కన్వీనర్ నల్లెల్ల రాజయ్య, ఆడెపు రవీంధర్, ప్రేమ్ కుమార్, కనకయ్య, రవి, చిలువేరు అశోక్, కొడం కుమారస్వామి పాల్గొన్నారు.

# గ్యాస్ పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా తెరాస వినూతన నిరసన

**జగిత్యాల మార్చి 24 (ప్రజామంటలు):** సామాన్యుడిపై అధిక భారం వేస్తూ కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న గ్యాస్, పెట్రోల్ డీజిల్ మరియు నిత్యవసర ధరల పెంపునకు వ్యతిరేకంగా టీఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పిలుపు మేరకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ తహసిల్



చౌరస్తా వద్ద ఎన్ హెచ్ 63 రహదారి పై కట్టెల పొయ్యి వెలిగించి నిరసన తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలోలైబ్రరీ ఛైర్మెన్ డా.చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ ఛైర్మెన్లు, ఎంపీపీ, జెడ్పీటిసి సభ్యులు, కౌన్సిలర్ లు, సర్పంచ్‌లు, యంపీటీసీలు, ఏఎంసి, పీఏసీఎస్, రైతు బందు సమితి, ఆత్మ ఛైర్మెన్లు, డైరెక్టర్ లు, రైతు బంధు గ్రామ కన్వీనర్లు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ నాయకులు, ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితులను అక్రమంగా అరెస్టు చేసిన పాలకుర్తి ఎస్.ఐ.ని సస్పెండ్ చేయాలి

**జనగామ మార్చి 24 (ప్రజామంటలు):** పాలకుర్తి మండలం మంచుప్పుల దళితులను పాలకుర్తి పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి నిర్బంధించడాన్ని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు రమావత్ మీట్యా నాయక్, జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్ మాట్లాడుతూ గత కొంతకాలంగా తమ కబ్జాలో ఉండబడిన అసైన్డ్ భూములలో డబుల్ బేడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టునప్పటికి తమకు ఇండ్లు ఇవ్వకపోవడంతో నిర్మాణమై ఉన్న ఇండ్లలో దళితులు నివాసం ఉంటున్నారని అధికారికంగా పట్టాలు ఇవ్వాలని శాంతియుతంగా నిరాహార దీక్షలు చేస్తున్న ఏడు మంది దళితులను అక్రమంగా అరెస్ట్ చేసి గదిలో నిర్బంధించారని చెప్పారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అనుమతితోనే దళితులపై ఈ దౌర్జన్యం జరుగుతుందన్నారు. ఎస్.ఐ. వంశీకృష్ణ టి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తగా వవహరిస్తున్నారని ఆరోపించారు.



ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్, తేజావత్ గణేష్ నాయక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లిప్తతో సామాన్యుని నడ్డివిరిచి,
# సామాజిక సంక్షోభ దిశగా ధరల పెరుగుదల !

దేశంలో ఆర్థిక విధానాలు నానాటికి తీసికట్టు నాగంభొట్లు అన్న చందంగా తయారయ్యింది. ప్రభుత్వం ఉన్నది పన్నులు వసూలు చేయడానికి తప్ప ప్రజల కోసం కాదని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రుజువు చేసుకున్నాయి. కరోనా, ఉక్రెయిన్ యుద్ధంతో దేశంలో ఆర్థిక వ్యవస్థ మొత్తంగా కుప్పకూలింది. డిల్లీలో కూర్చుని లెక్కలు వేయకుండా ప్రజల ఆర్థిక స్థితిగతులను లెక్కలు వేస్తే ఆర్థిక పరిస్థితి ఏంటన్నది చూడాలి. బంగారం కొనడానికి లేదు. భూములు అందుబాటులో లేవు. అలాగే ఇళు కట్టుకునే వీలు లేదు. ఆహార ధాన్యాలు కొనే ధైర్యం లేదు. తిండి తినడం కూడా భయంగా మారింది.

బ్యాంకులు సామాన్యులను వదిలి ఎగవేతదారుల వెంట పడుతున్నాయి. ఇలా అన్ని విధాలా ధరలు పెరిగిపోతున్నా..పాలకులు పట్టించు కోవడం లేదు. సరికదా అభివృద్ధికి ఇదే సూచిక అని చంకలు గుద్దుకుంటున్నారు. ఉక్రెయిన్ యుద్దానికి ముందు ఫిబ్రవరిలో ఆర్థిక పునరుత్తేజం కోసం భారత రిజర్వ్ బ్యాంక్ వేసుకున్న లెక్కలు తలకిందులు అయ్యాయి. క్షీణిస్తున్న రూపాయి విలువతో ఈ ఏడాది ఆసియాలోకెల్లా బాగా దెబ్బతిన్న కరెన్సీ ఇప్పుడు మనదేననడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక, స్టాక్‌మార్కెట్ కష్టాలు సరేసరి. ఈ మధ్య అవి కూడా తలకిందులు అవుతున్నాయి. భారత్ ఇప్పుడు ఆర్థిక, వాణిజ్య లోటులు రెంటినీ ఎదుర్కొంటోంది. జాతీయ, అంతర్జాతీయ ధరలు పెరుగుతుండడంతో దేశంలో ద్రవ్యోల్బణంపై తన వైఖరిని భారత రిజర్వ్ బ్యాంక్ పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

ధరలు ఇలానే పెరుగుతూ పోతే, వృద్ధిపై గట్టి దెబ్బ పడుతుంది. ఆర్బీఐ తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టడం ద్వారా రూపాయి విలువ మరింత పడిపోకుండా చూడాలి. ప్రజల్లో ఆర్థిక లావాదేవీలు పెరగాలి. సత్వర కార్యాచరణ చేపట్టడం ద్వారా ప్రజలకు పనులు కల్పించే పనులు చేయాలి.ప్రజల్లో రూపాయి చలామణి అయ్యేలా చేయాలి. ఉత్పత్తి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. ధాన్యం నిల్వలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. అలా కాకుండా అదేపనిగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం,గ్యాస్ ధరలు పెంచడం వల్ల ప్రజల జీవనంపై తీవ్రప్రభావం చూపగలదు. ఉక్రెయిన్ లోని యుద్ధ ప్రకంపనలు ప్రపంచమంతటినీ తాకుతున్నాయి. అక్కడి సెగ ఇక్కడి మన స్టాక్ మార్కెట్లు, మదుపరులు, ఆర్థిక విధాన నిర్ణేతలు ఇలా ప్రతి ఒక్కరికీ తగులుతోంది. రష్యా, ఉక్రెయిన్ల పోరు దీర్ఘకాలం సాగినకొద్దీ భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడనుంది. ఇప్పటికే స్టాక్ మార్కెట్ల పతనం, ఎన్నడూ లేనట్టు డాలర్‌కు 77 రూపాయల స్థాయికి కరెన్సీ విలువ క్షీణించడం, పెరగనున్న చమురు ధరలు వెక్కిరిస్తున్నాయి. కోవిడ్ అనంతరం క్రమంగా కోలుకుంటోందని భావిస్తున్న దేశ ఆర్థిక రంగం రానున్న రోజుల్లో ఇంకెంత ఒత్తిడికి గురవుతుందోనని ఆందోళన కలుగుతోంది. ద్రవ్యోల్బణం పెరుగుతుండడం మన ఆర్థిక విధాన నిర్ణేతలకు సవాలు కానుంది. ప్రపంచ సరకుల మార్కెట్లలో రష్యాది ప్రధాన పాత్ర కావడంతో అక్కడి కుదుపులన్నీ మనపై ప్రభావం చూపక మానవు. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద సహజవాయు ఎగుమతిదారు రష్యా. రెండో అతి పెద్ద చమురు ఎగుమతిదారూ ఆ దేశమే. ఆ దేశ జీడీపీలో అయిదోవంతు వీటి పుణ్యమే. ప్రపంచ చమురు దిగుమతుల్లో 12 శాతం రష్యా నుంచే వస్తాయి.

ఉక్రెయిన్‌పై రష్యా దాడి మొదలైనప్పటి నుంచి ముడి చమురు ఫ్యూచర్లు 26 శాతం పైగా పెరిగాయి. గత డిసెంబర్‌లో బ్యారల్ 70 డాలర్లున్న అంతర్జాతీయ ముడి చమురు ధర ఇప్పుడు దాదాపు రెట్టింపు అయింది. చమురు అవసరాల్లో 85 శాతానికి దిగుమతులపైనే ఆధారపడ్డ దేశం మనది. ఇప్పుడిక ముడిచమురు దిగుమతి ఖర్చు భారీగా పెరుగుతుంది. చమురు కోసం రష్యాపై ఆధారపడ్డ పాశ్చాత్య దేశాలు



తంటాలు పడుతున్నాయి. చమురు ధరల కారణంగా పెరిగే ఆ ఖర్చు ప్రభావం సరకుల రవాణా మీద పడుతుంది. సరకుల రేట్లకు రెక్కలొస్తాయి. ఆహార ధరలు పెరుగుతాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోతోంది. చమురుకు తోడు వంటనూనెలు ఉన్నాయి. ప్రపంచంలోసన్‌ఫ్లవర్ నూనెలో అయిదింట నాలుగొంతులు రష్యా, ఉక్రెయిన్‌ల ఉత్పత్తి కావడం గమనించాలి. మన సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతుల్లో 90 శాతం ఆ రెండు దేశాల నుంచే వస్తాయి. ఉక్రెయిన్ నుంచి సరఫరా నిలిచిపోతుందనే భయాలతో పామాయిల్, ఆవనూనెల ధరలు ఇప్పటికే పైకి చూస్తున్నాయి. గోదుమలు, మొక్కజొన్న, బార్లీ ప్రపంచ ఎగుమతుల్లోనూ రష్యా, ఉక్రెయిన్లది గణనీయమైన పాత్ర. వాటి రేట్లూ పెరుగుతున్నాయి. మన ఎరువుల దిగుమతుల్లో దాదాపు 17 శాతం పొటాష్, 60 శాతం ఎన్పీకే ఎరువులు రష్యావే. ఈ క్రమంలో దిగుమతులపై ఆధారపడ్డ మనం ధరల దాడిని ఎదుర్కోవాల్సి వస్తోంది. మన దగ్గర ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా వాణిజ్య పరంగా వాటిని ఎగమతులు చేసుకునే వ్యూహాలు కానరావడం లేదు. పసుపు, మిర్చి,అల్లం, వెల్లుల్లి, బియ్యం, పత్తి వంటి వాణిజ్య పంటలను అత్యధికంగగా ఎగుమతి చేసుకునే విధానాలు రూపొందాలి. మన ఎగుమతులను సమీక్షించకుండా అదే పనిగా దిగుమతులు పెరిగితే ద్రవ్యోల్బణం పెరగడమే గాకుండా రూపాయి మారకవిలువ కూడా పెరగడం ఖాయం.

వంటగ్యాస్ పై ఒకేసారి రూ. 50 పెంచడం దారుణం. ఈ పెంపుతో పేద, మధ్య తరగతి గృహిణుల కంట కన్నీరు తెప్పి స్తున్నది. నికరాదాయ వర్గాల బ్జడెట్లు ఈ దెబ్బతో తల్లకిందులవుతాయి. డీజెల్ ధర పెంపుతో నిత్యావసర సరకుల ధరలు ఆకాశాన్నంటుతాయి.

వంటనూనెలు మరింత ప్రియం కానున్నాయి. కీలకమైన ఈ ఇంధనాల ధరలు ఇలా పెరిగిపోతుండడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. ధరలు ప్రజల శక్తికి మించి పెరుగుతున్న చోట సామాజిక సంక్షోభం తలెత్తనుంది. నిత్యావసర సరకులు కొనుక్కోలేని అశక్తత ఏర్పడి అది అశాంతిని సృష్టించి వీధుల్లో అలజడికి కారణం అవుతుంది. ఈ కారణంగా మన దేవీయ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడం తప్పనిసరి. అలాగే ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా ఆర్థిక కార్యకలాపాలు సాగాలి. ఎగుమతులను పెంచాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచాలి. అమ్మకాలతో లాభం లేదని గుర్తించాలి. ఇవేవీ చేయ కుండా ఎన్ని కసరత్తులు చేసినా లాభం లేదని గమనించాలి. ఆర్తిక వ్యవస్థ చిన్నాభిన్నం కాకముందే పాలకులు మేల్కోవాలి. లేకుంటే పరిస్థితి సామాజిక సంక్షోభానికి దారితీయగలదని గుర్తించాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# పిల్లల స్వర్గం

ఆరోజు ఆదివారం. కిర్రుమని గేటు శబ్దమయింది.ఆశబ్దం కొడుకుతో చదివింది అప్పచెప్పించుకుంటున్న సురేఖ చెవులకెక్కలేదు. చిన్నారి చక్రధర్ ఏడుస్తూ అమ్మకు ఏదో అప్పజెబుతున్నాడు. వాడి కళ్లనిండా కన్నీరు. చెంపలపైన నీటిచారలు .జుట్టు రేగి ఉంది. వెక్కిళ్లు పెడుతూనే అప్పజెబుతున్నాడు. వాడు ఎక్కడైనా గుర్తురాక చెప్పలేక ఆగిపోతే బాధతో,ఆవేశంతో,పిచ్చిపట్టినట్లు అరుస్తోంది సురేఖ. ఆమె ముఖం అసహనంగా మండిపోతున్నట్లు ఉంది. గుమ్మం దగ్గర నిల్చుని ఐదునిమిషాలు ఈతతంగమంతా గమనించారు జగన్నాథంగారు.సురేఖ ఈలోకంలో



లేదని,తాను ఎంతసేపు నిల్చున్నా గుర్తించదని అర్థంచేసుకున్నారు.%శ్రీ% "ఏమ్మా!సురేఖా!బాగున్నారా?" అంటూ చెప్పులు వదిలి లోనికి ప్రవేశించాడు. ఆపిలుపుకు ఉలిక్కిపడి ఈలోకంలోకి వచ్చింది. ఆయన్ను చూడగానే"రండి...బాబాయ్... గారూ!పిన్నీ, పిల్లలు బాగున్నారు కదా ?" అంటూ ఆహ్వానించింది.

ఆయన సమాధానం చెప్పి "కాళ్ళూ, ముఖం కదుక్కుని వచ్చి కూర్చున్నారు. ఫ్లాస్కులోని టీ తెచ్చి ఇచ్చింది.

చక్రధర్... పలకలో ఏవో గీసుకుంటున్నాడు. పనిమీద బజారుకెళ్లిన నాగరాజు అరగంట తర్వాత ఇల్లు చేరాడు. తండ్రిరాగానే పరుగున వెళ్లి చెయ్యిపట్టుకున్నాడు చక్రధర్!నాగరాజు చెయ్యి విడిపించుకుని జగన్నాథంగారి దగ్గరకెళ్లి, పలకరించి క్షేమసమాచారాలడిగాడు.

చక్రధర్%ౌ%పలకపట్టుకుని పరుగున వచ్చాడు."నాన్నా!నాన్నా! నేను బొమ్మ గీశాను. చూడు" అన్నాడు.

నాగరాజు పలకవైపు చూడకుండా టి.వి.ఆన్%ౌ%చేస్తూ "ఏదైనా ప్రశ్న, జవాబు వ్రాసి చూపించు. వెళ్లు" అన్నాడు. టి.వి.చూస్తూ జగన్నాథంగారితో కబుర్లు మొదలుపెట్టాడు. కొంతసేపటి తర్వాత పలకనిండా ప్రశ్నలు,జవాబులు వ్రాసుకుని తండ్రిదగ్గరకొచ్చి చూపించబోయాడు చక్రధర్. నాగరాజు చూడకుండానే "సరే!తుడిచేసి ,మరికొన్ని రాయ్!" అన్నాడు. వాడు ముఖం వ్రేలాడేసుకుని తల్లి దగ్గరకెళ్లి చూపించాడు."అమ్మా!అమ్మా!కథచెప్పవా ?"అన్నాడు.

"కథకు కాళ్లులేవు. ముంతకు చెవుల్లేవు. వెళ్లి చదువుకో" అంది సురేఖ.

వాడు వినలేదు.

కథచెప్పమని గోము చెయ్యబోతే"చెప్పేది నీకే. వెళ్లి చదువుకో" అని గద్దించింది.

వాడిముఖం బాధతో మలమల మాడి పోయింది.కళ్లలో గిర్రున నీళ్లు తిరిగాయి. వెళ్లి పేపరుపై బొమ్మ గీయసాగాడు. అది చూసి నాగరాజు వాడి దగ్గరికెళ్లి చదువుకోమని గద్దించాడు.చక్రధర్ బాధపడుతూ పుస్తకంలో తలదూర్చాడు. ఇదంతా గమనిస్తున్న జగన్నాథంగారు "వచ్చినప్పటినుండి చూస్తున్నా! పిల్లవాడిపట్ల మీప్రవర్తన సరిగాలేదు. వాడిని నిర్లక్ష్యం చేస్తున్నారు." అన్నారు.

"వాడిని నిర్లక్ష్యం చేయడమేంటి మాస్టారూ! వాడు మా ప్రాణం. వాడికి పాతికజతల దుస్తులున్నాయి.కోరిన తినుబండారాలు కొనిస్తాము.వేలరూపాయల ఫీజు కట్టి చదివిస్తున్నాము.వాడికేం తక్కువ చేసాము?"అన్నాడు నాగరాజు.

"వాడు కోరినవి చేసి పెడతాను. వాడికి చిన్నదెబ్బతగిలినా విలవిలలాడతాము. అలాంటి మేము నిర్లక్ష్యం చేయడమేంటి బాబాయ్"!అంది సురేఖ.

జగన్నాథంగారు వారివైపు సూటిగా చూసి "వాడికి అన్నీ అమర్చామని మీరనుకుంటున్నారు.కానీ వాడి ఒంటరితనాన్ని దూరంచేసే ప్రేమను అందించడం లేదు. పిల్లలకు అమ్మ,నాన్నలతో కబుర్లు చెప్పాలని ఉంటుంది.తాము గీసిన బొమ్మలు చూపి, నేర్చుకున్న గేయాలు పాడి మెప్పుపొందాలని ఉంటుంది. కథలు వినాలని ఉంటుంది. ఆడుకోవాలని ఉంటుంది.మనం యాంత్రిక జీవితంలోపడి పట్టించుకోం.కథలు చదువుకు అడ్డం అనుకుంటాం.కథలులోకజ్ఞానాన్ని, మంచీ చెడు విచక్షణను, విలువలను పెంచుతాయని గుర్తించం. ఆటలు, కథలు ,మంచీ చెడు చెప్పని చోట వేలఫీజులు కట్టి చేర్చుతాం. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అందించే ఆటలు, గ్రంథాలయపీరియడ్ గురించి పాఠశాలనిర్వాహకులను అడగం. మార్కులు,ర్యాంకుల గురించి మాత్రమే అడుగుతాం.వారంరోజులూ రాత్రీపగలు యంత్రాల్లా తరగతి పుస్తకాలమధ్య నలిగే పిల్లలకు సెలవురోజయినా ఆడుకునే అవకాశం,కథలు వినే, చదివే అవకాశం,అమ్మ,నాన్నలతో కబుర్లు చెప్పే అవకాశం ఇవ్వం. వాళ్లమనసులో బాధ అర్థంచేసుకోం.వాళ్ల ఒంటరితనాన్ని గుర్తించలేము.

వాళ్ల ఉత్సాహాన్ని అల్లరి అంటాం.తమ చుట్టూ ఉన్న వాటి గురించి తెలుసుకోవాలని పిల్లలడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా చదువుకోమని గదమాయిస్తాము.తెలుసుకోవాలనే ఉత్సుకతను ఆదిలోనే నరికేస్తాము. ఎన్నోపనులతో అలిసిపోయామంటాం. టి.వి.ని,సెల్ ఫోన్ ను ఆశ్రయిస్తాము. పిల్లలతో గడిపి అలసట తీర్చుకోవచ్చని గుర్తించం.పని,స్నేహితులు,%శ్రీ%ఊరిరాజకీయాలు,అనవసరకబుర్లు,టి.వి,సెల్ ఫోను కోసం కేటాయించే సమయంలో కొంతసమయం పిల్లలతో కథలు కబుర్లు చెప్పడానికి ఉపయోగించలేము.

వాళ్ల ఆటలు, గెంతులు మనకు అడ్డం. మనం కోరుకునే మార్కులు రాకుంటే మన కళ్లలో విషం. మార్కులు, ర్యాంకులే జీవితమని నూరిపోస్తాం. భవిష్యత్తులో ఆత్మహత్యలకు కారణమవుతాం.ఇదీ పిల్లలకోసం మనం చేస్తున్న త్యాగం. ఆదివారంకూడా ఆనందాన్ని పంచలేము.అల్లరిచేస్తే గదిలో బంధిస్తా!ప్రతిక్షణం చదవకపోతే వీపు చీరేస్తా! జవాబులు అప్పజెప్పకుంటే తొడపాశం పెడతా!మెడలు తోముతా! అంటూ బడిలో ,ఇంట్లో పిల్లల చిన్నిప్రపంచానికి మనమిస్తున్న గౌరవం ఇది.పిల్లలకూ మనసుంది.ఆమనసుకు ఇష్టాఅయిష్టాలున్నాయి.వాడి శరీరానికి చిన్నగాయమైతే విలవిలలాడుతాం. మనసు గాయాన్ని గుర్తించలేం. పిల్లలఆలోచనల సృజనాత్మకత స్వర్గంనుండి వాళ్లను దూరంచేయకండి." అంటూ సుదీర్ఘంగా వేదనతో చెప్పారు జగన్నాథంగారు.

నాగరాజు,సురేఖ ఒకరిముఖంఒకరు చూసుకున్నారు.వారి ముఖంలో తప్పుచేసిన భావం స్పష్టంగా కనిపిస్తోంది.

మీరు ఇంత వివరంగా చెప్పేదాకా మాతప్పు మాకు తెలియలేదు, మాస్టారూ! క్షమించండి "అన్నారు ఇద్దరూ.

డి.కె.చదువులబాబు.ప్రొద్దుటూరు.కడపజిల్లా
9440703716

### సకల జీవరాశుల సంక్షేమం కోరుకోవాలి ( ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,మార్చి24 : ప్రతి రోజూ– తనకు సంబంధం లేని మనిషి క్షేమం కోరి హృదయపూర్వక ప్రార్థన చేసే వ్యక్తికి అదే ఆరోగ్యం, ఆనందం! వాటి కోసం అతడు ఎక్కడికీ వెళ్లనక్కరలేదు. అలా ప్రార్థన చేస్తున్నప్పుడే, శరీరంలో మార్పులు కలుగుతాయి. మనసులో చక్కటి భావ ప్రకంపనలు ఏర్పడి, ధ్యానంగా మారి, రోగాల్ని దూరం చేస్తాయి. ఇది యోగుల బోధ.సర్వుల హితం కోరడంలో ప్రేమ ఇమిడి ఉంటుంది. ఎవరి కోసం వారే ఉంటే, ఆ జీవితం నిష్ఫలం. దానికి ప్రాముఖ్యం, అర్థం ఉండవు. మనిషి జీవితం ఏ క్షణం నుంచి ఇంకొకరి కోసం సాగుతుందో, ఆ క్షణం నుంచే సేవాభావం వెలుగొందుతుంది. సేవ కేవలం హృదయానికి సంబంధించినదై ఉండాలి. దాన్ని ఆలోచనలు, మాటలు అనుసరించాలి. ఆలోచనను హృదయం ఎప్పుడూ మంచి దారిలోనే నడిపిస్తుంది. హృదయం ఒక దిక్సూచి. ప్రేమకు అది కేంద్రస్థానం. సేవ, ప్రేమల్ని మనిషి కళలుగా నేర్చుకోవాలి. అదే సమగ్ర జీవిత కళ. అహంకారాన్ని విడనాడాలి. ఉపనిషత్తులకు ప్రాధాన్యాల పట్టిక ఉంది. అందులో అన్నింటికన్నా ముందు ఉండేది మానవత్వమే.సకల జీవరాశులూ చల్లగా ఉండాలన్న భావన పెరిగేకొద్దీ, మనిషి అసలైన ఆనందానికి అర్థం తెలుసుకుంటాడు. అటువంటి నామస్మరణ ఉన్న చోట, మంచి వెల్లివిరుస్తుంది. అప్పుడే రుషులు సంతోషిస్తారని, దేవతలు దీవిస్తారని ఉపనిషత్ వాక్యం!

# ధర్మపురి క్షేత్రంలో భక్తజన సందోహం...
## అవధులు దాటిన భక్తి పారవశ్యం

దక్షిణ కాశీగా, హరిహర క్షేత్రంగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్ట మైన రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా, గోదావరి తీరస్థ పవిత్ర తీర్థంగా పేరెన్నికగన్న ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నర సింహ (ఉగ్ర, యోగానంద, శ్రీ వెంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం ధర్మపురి పట్టణంలో భక్తి పారవశ్యం అవధులు దాటింది. "తడి బట్ట స్నానాలయ్యో నరసయ్యా, నీ గుళ్ళో పూజలయ్యో, చంకనా బాలాలయ్యో నరసయ్యా, నెత్తిమీద ముళ్ళాలివిగోబీ గండి దాటి మేమొస్తిమో నరసయ్యా, గట్టెక్కించి మమ్ము దోలవో" అంటూ జానపద బాణీలలో రాష్ట్రేతర ప్రాంతాల నుండి ఏతెంచిన భక్తుల భగవన్నామ స్మరణలతో, గీతాలా పనలతో క్షేత్రం మారు మోగింది. ఔరంగాబాద్, చంద్రాపూర్, నాందేడ్ లాంటి సుదూర ప్రాంతాల నుండి ప్రత్యేక మరియు ఆర్టీసి బస్సులలో ప్రాచీన వంశ పారంపర్య ఆచార క్రమంలో వచ్చిన భక్తులు పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, దర్శనార్థం ఆలయాల ముందు వేచి నిలుచున్నారు. ప్రధానాలయాలలో పంచోపనిషత్ యుక్త ప్రత్యేక పూజలు, నిత్య కళ్యాణ, ప్రత్యేక పూజలు దేవస్థాన ఆస్థాన వేద పండితులు రమేశ్ శర్మ, ముత్యాల శర్మ అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, నేరేళ్ల శ్రీనివాసా చార్య, నరసింహ మూర్తి, రమణాచార్య, అశ్విన్, వంశీ, విజయ్, కిరణ్, ఆస్థాన పౌరోహితులు కందాల పురుషోత్తమాచార్య, సంబంధిత ఆలయాల అర్చకులు, దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్, రామయ్య నేతృత్వంలోని అభివృద్ధి కమిటీ సభ్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. ముఖ్యంగా కోరిన కోర్కెలు తీర్చే ప్రధాన దైవమైన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ ఏకాంత ఉత్సవ సందర్భంగా మూల విరాట్టులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.



### దేవస్థానంలో మెక్కులు తీర్చుకున్న భక్తులు

బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా గురువారం వంశపారంపర్య ఆచార ఆచరణ నేపథ్యంలో రాష్ట్రం నలుమూలలనుండేకాక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాలనుండి ఎతెంచిన భక్త జనం దేవస్థానంలో మెక్కులు తీర్చుకున్నారు. రథోత్సవ అనంతరం నిర్వహించే స్వాముల ఏకాంతోత్సవ వేడుకలలో భాగస్వాములు కావడం సనాతన సాంప్రదాచారణ కాగా, సుదూర ప్రాంతాలనుండి ఎలా సాంప్రదాయాలను ఆచరిస్తున్న భక్తులు పిల్లా పాపలతో గోదావరి నదికి మూటా ముళ్ళే నెత్తిన పెట్టుకు వచ్చిన భక్తులు, మంగళ స్నానాలను ఆచరించి, గోదావరి మాతను అర్చించి, దాన ధర్మాదులను ఆచరించి, వివిధ ఆలయాలలో దైవ దర్శనాలు చేసుకున్నారు. ప్రధానంగా నారసింహ ప్రధానాలయంలో కోడె మెక్కులు, గండా దీపం, పట్టినామాలు, కోరమీసాలు తదితర మెక్కులు తీర్చుకుని, స్వామి సన్నిధిలో తమ కోర్కెలు తీరాలని ముడుపులు కట్టారు.

### గోదావరిలో ఘనంగా చక్ర తీర్థం

శ్రీయోగానంద, ఉగ్ర నారసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి గోదావరి నదిలో స్వామి వారల చక్రతీర్థం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముప్వురు స్థానిక దైవాల రథాలను ప్రధాన రహదారి గుండా నంది విగ్రహ చౌరస్తా వరకు ఊరేగింపు జరిపిన అనంతరం రాత్రి 8.30 గంటలకు మంగళ వాద్యాలు, వేద మంత్రాల మధ్య స్వాముల ఉత్సవ విగ్రహాలను గోదావరి నది పైభాగం వరకు భక్త జనం తోడురాగా తీసుకవెళ్ళి నదినీటి సమీపాన ఆసీనుల గావించారు. అవభృత స్నానాలు ఆచరించిన అనంతరం స్వాములకు షోడశో పచార పుజలు గావించారు. స్వాముల పాదాలు స్పృశించిన నదీజలాలను భక్తులపై సంప్రోక్షణగా వించారు. దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ , కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, దేవస్థాన వంశ పారంపర్య యాజ్ఞికులు కందా లై పురుషోత్తమాచార్య, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, వివిధ ఆలయాల అర్చకులు, వేద పండితులు, దేవస్తాన అభివృద్ధి కమిటీ బాధ్యులు, సిబ్బంది, భక్తులు యేడాదికో సారి మాత్రమే రథోత్సవం నాటి రాత్రి నిర్వహించే ఆపురూప కార్యక్రమంలో భాగస్వాములైనారు. ఆ తర్వాత సాంప్రదాయాచణ ప్రకారం మధ్వాచారి పవన్ కుమార్ గృహంలో పూజలందుకుని, రాత్రి విందు భోజనం ఆరగించి, ఊరేగింపుగా దేవస్థానానికి తిరిగి వచ్చిన అనంతరం పుష్పయాగం కార్యక్రమాన్ని నిర్వహించి, దైవాలను కీర్తించారు. సంతాన ఫలాపేక్ష గలిగిన వారికి మాల ధారణగా వించారు. ఎస్ ఐ కిరణ్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

### ఆకట్టుకున్న సంగీత విభావరి

బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా, దేవస్థానం పక్షాన నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా రాత్రి దేవస్థానంలోని శేషప్ప కళా వేదికపై, ధర్మపురి క్షేత్రానికి చెందిన ఆకాశవాణి, టీవి గాయకులు గుండి జగదీశ్ శర్మ, ప్రఖ్యాత గాయని కవితా ప్రసాద్ లచే నిర్వహించ బడిన సంగీత విభావరి ఆకట్టుకుంది. వాద్య సహకారంతో అలవోకగా చేసిన గానం రసజ్ఞులైనా శ్రోతలను రంజింప జేసింది. ప్రధానంగా త్యాగరాజ కృతులు, అన్నమయ్య కీర్తనలు, సినీ భక్తిరస ప్రధాన తదితర పాటలు రంగీతజ్ఞులను పరవశుల చేశాయి.

### దేవస్థానానికి గణనీయ ఆదాయం

బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానానికి గణనీయ ఆదాయం చేకూరింది. ఈ నెల 14నుండి 23 వరకు 10రోజులకు గాను వివిధ టికెట్ల ద్వారా 19,00,762 రూపాయలు, ప్రసాదాల ద్వారా 21,52,860 రూపాయలు, అన్నదానం ద్వారా 6,52,766 రూపాయలు మొత్తం 47,06,388 రూపాయల ఆదాయం లభించింది. గత సంవత్సరం వివిధ టికెట్ల ద్వారా 14,33,437 రూపాయలు, ప్రసాదాల ద్వారా 13,48,477 రూపాయలు, అన్న దానం ద్వారా 3,61,313 రూపాయ లు మొత్తం 31,43,227 రూపాయ లు లభించాయి. ఈ ఏడు 15,63,161 రూపాయలు అదనపు ఆదాయం సమకూరినట్లు ఏ సీ ఈ ఓ శ్రీనివాస్ సంకటాల తెలిపారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# దేశంలో కొత్తగా 1,938 కరోనా కేసులు
## గడిచిన 24 గంటల్లో 67 మంది మృతి

న్యూఢిల్లీ,మార్చి24(ఆర్ఎన్ఎ): దేశంలో గడిచిన 24 గంటల్లో కొత్తగా 1,938 కరోనా కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా గడిచిన 24 గంటల్లో 67 మంది మృతి చెందారు. కరోనా నుంచి మరో 2,531 మంది బాధితులు కోలుకున్నారు. దేశంలో ప్రస్తుతం 22,427 కరోనా యాక్టివ్ కేసులున్నాయి. ఇప్పటి వరకూ కొవిడ్‌తో మృతి చెందిన వారి సంఖ్య 5,16,672కి చేరింది. దేశంలో ప్రస్తుతం కరోనా పాజిటివిటీ రేటు 0.29 శాతంగా ఉంది. ఇకపోతే దేశంలో కరోనా కేసులు తగ్గిపోవడంతో ప్రభుత్వం బుధవారం ఆంక్షలు ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇదే క్రమంలో మాస్కు ధరించడం, వ్యాక్సిన్ తసీఉకోవడం, భౌతిక దూరం పాటించడం ముఖ్యమని స్పష్టం చేసింది. మరోవైపు కర్నాటక రాష్ట్రంలో కొవిడ్ ప్రభావం బెంగళూరులోనే కొనసాగుతోంది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 93 మందికి పాజిటివ్ నిర్ధారణ కాగా బెంగళూరులోనే 75 మంది ఉన్నారు. 21 జిల్లాల్లో ఒక్కకేసు కూడా నమోదు కాలేదు. ఐదు జిల్లాల్లో ఒక్కో కేసు నమోదు కాగా మూడు జిల్లాల్లో పదిలోపు కేసులు నమోదయ్యాయి. 128 మంది కోలుకోగా బెంగళూరులో ఒకరు మృతి చెందారు. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ జిల్లాల ఆసుపత్రుల్లో 1802 మంది చికిత్స పొందుతుండగా బెంగళూరులోనే 1613 మంది ఉన్నారు. ఏడు జిల్లాల్లో యాక్టివ్ కేసులు లేవు. రాష్ట్రంలో కొవిడ్ ప్రభావం బెంగళూరులోనే కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 93 మందికి పాజిటివ్ నిర్ధారణ కాగా బెంగళూరులోనే 75 మంది ఉన్నారు. 21 జిల్లాల్లో ఒక్కకేసు కూడా నమోదు కాలేదు. ఐదు జిల్లాల్లో ఒక్కో కేసు నమోదు కాగా మూడు జిల్లాల్లో పదిలోపు కేసులు నమోదయ్యాయి. 128 మంది కోలుకోగా బెంగళూరులో ఒకరు మృతి చెందారు. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ జిల్లాల ఆసుపత్రుల్లో 1802 మంది చికిత్స పొందుతుండగా బెంగళూరులోనే 1613 మంది ఉన్నారు. ఏడు జిల్లాల్లో యాక్టివ్ కేసులు లేవు.

## కేంద్ర ప్రభుత్వ పని తీరును ఎండగట్టాలి

మొదటిపేజీ తరువాయి..



రాస్తారోకో లాంటి వివిధ నిరసన ప్రదర్శనలతో, బిజెపి కేంద్ర ప్రభుత్వ తీరును ప్రజల కళ్లకుకట్టేలా చేశారు. ఈసందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు

గడిచిన 8 ఏండ్లలో కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలు మెచ్చేలా ఒక్కకార్యక్రమం చేసింది లేదన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని,అడ్డగోలుగా ధరలు పెంచుతూ సామాన్యుల అరి గోస పెడుతున్న మోడీ ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ, బిసిల అభ్యున్నతికి పాటు పడక పోగా నిరుద్యో గులకు పరిశ్రమలు స్థాపించిన పాపాన పోలేదని విమర్శించారు.

తెలంగాణ రాష్ట్రం వ్యవసాయాధారిత ప్రాంతమని నూటికి డెబ్బై ఐదు మంది వ్యవసాయం మీద ఆధారపడి

ఉన్నారని భూములన్నీ సాగులోకి వస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని,ప్రభుత్వం పాటుపడుతుంటే మరో వైపు కేంద్ర ప్రభుత్వం వడ్లు కొనుగోలు పై ద్వందనీతిని అనుసరిస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వడ్ల కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వం తప్పించుకునే పన్నాగం తప్ప మరొకటి కాదని, యావత్తు తెలంగాణ రైతుల జీవస్మరణ సమస్యకోసం పోరాటం చేస్తున్నారన్నారని మంత్రి దుయ్యబట్టారు

మహా ఉద్యమం కోసం అందరూ కలిసికట్టుగా పోరాటం కోసం ముందుండాలని ధర్నాకు హాజరైన తెరాస శ్రేణుల కు మంత్రి పిలుపునిచ్చారు.కరీంనగర్ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, పలు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మార్కెట్, పాక్స్ చైర్మన్లు, రైతు కమిటీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, పదాధి కారులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీనామాకు వెనకాడబోను

## అలాగని విపక్షాలకు తలొగ్గేది లేదు
## పాక్ ప్రధాని ఇమ్రాన్ సంచలన వ్యాఖ్యలు

ఇస్లామాబాద్,మార్చి24: రాజీనామాకు తాను వెనకాడబోనని పాకిస్థాన్ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విపక్షాల ఒత్తిళ్లకు తలొగ్గేదిలేదంటూ వ్యాఖ్యలు చేశారు. పనిలో పనిగా పాక్ ఆర్మీని విమర్శిస్తూ.. భారత్‌పై ప్రశంసలు గుప్పించాడు. ప్రభుత్వాన్ని కూల్చేందుకు అవిశ్వాసం తేబోతున్న ప్రతిపక్షాలపై విరుచుకుపడుతూ.. తన ప్రభుత్వ పనితీరును సమర్థించుకున్నాడు. పార్లమెంటులో ఇమ్రాన్‌ఖాన్‌పై



ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి క్రమంగా బలం పెరుగుతోంది. ఈ నెలాఖరున ఓటింగ్ జరగనున్న ఈ తీర్మానానికి సంకీర్ణ ప్రభుత్వంలోని మూడు పార్టీలు తాము అనుకూలంగా ఉన్నామంటూ సంకేతాలు ఇచ్చాయి. దీంతో ఇమ్రాన్ ప్రభుత్వం కూలిపోకతప్పదని స్పష్టమౌతోంది. దేశంలో ఆర్థిక సంక్షోభానికి కారకులయ్యారంటూ ఇమ్రాన్‌పై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై చర్చించే కీలక సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పనిలో పనిగా.. భారత ఆర్మీ భేషుగ్గా పని చేస్తుందని మెచ్చుకున్నాడు. భారత ఆర్మీ.. అక్కడి ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకోదు. అలాగే భారత విదేశాంగ విధానం అద్భుతంగా ఉంటుందని, పౌరుల కోసం ఎంతకైనా తెగిస్తుందంటూ ఆకాశానికి ఎత్తాడు. ఇక భారత్.. ఏ ఒత్తిళ్లకూ తలొగ్గని దేశమని, విధానాలు సక్రమంగా ఉండడం వల్లే తటస్థ వైఖరి అవలంభిస్తుందంటూ వ్యాఖ్యానించాడు. అంతేకాదు భారత్ విధానాలు ఆ దేశానికి ఎంతో మేలు చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. పదవీ గండంపై స్పందిస్తూ.. రాజీనామాకు తాను ఎప్పటికైనా సిద్ధమని పేర్కొన్నాడు. అలాగని విపక్షాల ఒత్తిళ్లకు తాను తలొగ్గనని, ఆర్మీకి డబ్బులిచ్చి ప్రభుత్వాన్ని, పదవిని నిలబెట్టుకోలేనంటూ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పార్లమెంటులో ఇమ్రాన్‌ఖాన్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి క్రమంగా బలం పెరుగుతోంది. ఈ నెలాఖరున ఓటింగ్ జరగనున్న ఈ తీర్మానానికి సంకీర్ణ ప్రభుత్వంలోని మూడు పార్టీలు తాము అనుకూలంగా ఉన్నామంటూ సంకేతాలు ఇచ్చాయి. దీంతో ఇమ్రాన్ ప్రభుత్వం కూలిపోకతప్పదని స్పష్టమౌతోంది. దేశంలో ఆర్థికసంక్షోభానికి కారకులయ్యారంటూ ఇమ్రాన్‌పై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై చర్చించే కీలక సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో సంకీర్ణ ప్రభుత్వంలోని ముత్తహిదా ఖౌమీ మూవ్‌మెంట్ – పాకిస్తాన్ (ఎంక్యూఎం – పీ), ది పాకిస్తాన్ ముస్లింలీగ్ – ఖయిద్ (పీఎంఎల్– క్యూ), బలోచిస్తాన్ అవామీ పార్టీ (బీఏపీ) ప్రతిపక్ష కూటమికి మద్దతు పలుకుతున్నట్లు స్థానిక పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. ఈ మూడు పార్టీలకు 17 మంది సభ్యులు ఉన్నారు. ఇమ్రాన్ సొంత పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్‌కు చెందిన 24 మంది సభ్యులు ఇప్పటికే తిరుగుబాటు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ వ్యవహారంపై ప్రభుత్వం సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించింది. కోర్టు వీరిని అనర్హులుగా ప్రకటిస్తే.. అవిశ్వాస తీర్మానం ఓటింగు నుండి వారు దూరమౌతారన్నది ఇమ్రాన్ వ్యూహం. ఈ పిటిషన్‌పై నేడు విచారణ జరగనుంది. అయితే తాను రాజీనామా చేయనని, చివరి బంతివరకు ఆడతానని తనదైన శైలిలో మాజీ క్రికెటర్, పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ పేర్కొన్నారు. ఆర్మీని రాజకీయాల్లోకి లాగి విమర్శించకూడదని, తటస్థ వైఖరి గురించి గతంలో తాను చేసిన వ్యాఖ్యలు అపార్థం చేసుకొన్నారని, ఇప్పటికీ తనకు ఆర్మీతో సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు.

## యజమాని ఇంటి ముందు చెత్త పోసిన సిబ్బందికి కమీషనర్ మెమో

జగిత్యాల మార్చ్24 (ప్రజా మంటలు) :



పన్ను చెల్లించని యజమాని ఇంటి ముందు చెత్తవేసిన మున్సిపల్ కార్మికులకు కమీషనర్ మెమో జారి చేసినట్లు చైర్మన్ భోగ శ్రావణి తెలిపారు. పన్ను వసూలు విషయంలో ఆఫీకారులకు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని, ఎలుక తరబడి పన్ను కట్టకాకుండా ఉండడం, సిబ్బందికి సహకరించకపోకడం పట్టణాభివృద్ధికి ఆటంకం కలిగించినట్లుగా భావించాలని, అలా కాకుండా సకాలంలో పన్ను చెల్లించి సకరించాలని ఆమె కోరారు . ఈ రోజు 28వ వార్డులో మున్సిపల్ సిబ్బంది కొంతమేర సహనం కోల్పోయి ప్రవర్తించినట్లు తెలుసి, వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్ కుసుచించగా, మెమో జారిచేసినట్లు శ్రావణి తెలిపారు.పట్టణ అభివృద్ధికి ప్రజలు,పాలకవర్గం,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని,దీనికి అందరూ సహకరించాలని చైర్మన్ బోగ శ్రావణి ప్రవీణ్ కోరారు.

## జిల్లా పోలీస్ భవనాల నిర్మాణ పనులపై డిజిపి విదడియొ కాన్ఫరెన్స్

జగిత్యాల మార్చ్ 24 (ప్రజా మంటలు) : కొత్తగా ఏర్పడిన జిల్లాలో నూతన పోలీస్ భవనాలు నిర్మాణ పనులకు సంబంధించి, రాష్ట్ర డి.జి.పి. శ్రీ ఎం.మహేందర్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్ని జిల్లా ల ఎస్పీ లు, కమిషనర్ లు కాంట్రాక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లొ జగిత్యల ఎస్పి సింధూ శర్మ పాల్గొని, జగిత్యాల పోలిసు భవనాల నిర్మానపనుల పురొగతిని వివరించారు.



ఈ సందర్భంగా డీజీపీ గారు మాట్లాడుతూ, ప్రజలకు సత్వర పోలీస్ సేవలు అందించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక%శీ%గా అన్ని హంగులతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో నిర్మిస్తున్న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాల సముదాయాన్ని వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకరావాలని జిల్లా ఎస్పీ లకు, పోలీస్ కమిషనర్ లకు, హౌసింగ్ బోర్డ్ అధికారులకు,కాంట్రాక్టర్ల కు డీజీపీ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయాలతో పాటుగా ఎస్పీ రెసిడెన్సీ మరియు ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ప్లాన్ ప్రకారం మాత్రమే నిర్మాణ పనులు జరగాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత ఎస్పీలు కమిషనర్లు పర్యవేక్షించాలని సూచించారు. ముందుగా అనుకున్న తేదీల ప్రకారం పోలీస్ కార్యాలయాలను ప్రారంభించే విధంగా చూడాలని అన్నారు. జిల్లాలో పోలీస్ ప్రధాన కార్యాలయంలో పూర్తి అయిన పనులు మరియు ఇంకా పూర్తి చేయవలసిన పనుల గురించి తీసుకుంటున్న ప్లాన్ ఆఫ్ యాక్షన్ గురించి ఎస్పీ గారు డిజిపి గారికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపీఎస్, అదనపు ఎస్పీ శ్రీ రూపేష్ ఐపీఎస్, ఎ ఒ చంద్రమోహన్ పాల్గొన్నారు.

# యోగానంద నరసింహ ఏకాంతోత్సవం

మొదటిపేజీ తరువాయి..

రాత్రి 9.30 గంటలకు ప్రారంభమై రాత్రి చాలా సేపటి వరకు కొనసాగింది. స్వామివారి ఏకాంతోత్సవ కార్యక్రమంలో ముందుగా ప్రధానాలయంలో, స్వామి ఉత్సవ మూర్తులను అలంకరించి, గరుడ స్థంభం వద్ద నిలిపి, ప్రత్యేక ఉత్సవ పూజలొనరించారు. వేద, శాస్త్ర, పురాణ, నృత్య, సంగీత, వాద్య, మౌన అదిగా గల సప్త ఆవరణ ప్రదక్షిణ లలో బోయీలు, భక్తులు స్వామివారిని ప్రధానాలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు తిప్పగా, భక్తులు అనుసరించారు. దేవస్థానం వంశపారంపర్య పౌరోహితులు కందాల పురుషోత్తమాచార్య, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశర్మల మార్గ నిర్దేశకత్వంలో దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్ సంకటాల, వివిధ ఆలయాల అర్చకులు నంబి శ్రీనివాసాచార్య. రమణాచార్య, నరసింహ మూర్తి, అశ్విన్, వంశీలు సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు. సప్తమ ప్రదక్షిణల అనంతరం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఆలయ ప్రాంగణానగల మంటపం లోని ఊయలలో లక్ష్మీ, కళ్యాణ యోగానంద నృసింహుని పవళింపు గావించి, అలౌకికానంద భరితులైన భక్తజన సమక్షంలో కన్నుల పండువగా వైకుంఠ నాథుని, లక్ష్మీదేవి ఏకాంత వేడుకలను సాంప్రదాయ రీతిలో నిర్వ హించారు. పవళింపు సేవ, నీరాజనం, మంత్రపుష్పం, ప్రసాద వితరణాదులను నిర్వహించారు. విశేషార్చనలు చేశారు. వేదవిదుల మహదాశీర్వచనాన్ని గావించి, ప్రసాద వితరణ చేశారు.

### ఘనంగా వేంకటేశ్వర పుష్పయాగం

బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి శ్రీవేంకటేశ్వర స్వామి పుష్ప యాగాన్ని నిర్వహించారు. లోక కళ్యాణార్థం ఉత్సవ పరిసమాప్తి సందర్భంగా కలియుగ వేలుపైన వెంకన్న ప్రీతికై దేవస్థాన యాజ్ఞకులు కందాలై పురుషో మాచార్య, వేదపండితులు బొజ్జా రమేశశర్మ, ఆచార్యత్వంలో ఆలయ ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీధరాచార్య. శ్రీనివాసా చార్యులు భక్తి శ్రద్ధాసక్తులతో వాసుదేవ ద్వాదశాక్షరీ గోపాల పూజ యుక్త (నాగవెల్లి) పుష్ప యాగం కార్యక్రమాన్ని నిర్వహించారు. వేంకటేశ్వర మందిరంలోని మంటపంలో, పంచవర్ణాలతో చక్రాబ్జమును చిత్రించి, పుష్పాలం కృత శోభాయమాన పీఠమందు వేంకటనాథుని వేంచేపు చేసి, నలువైపులా ద్వార కుంభాలనుంచి రుక్, యజుర్, సామాధర్వణ వేదాలతో, శాస్త్ర సంగీతాది కళలతో స్వామిని సేవించారు. దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మెన్ రామయ్య, సభ్యులు, ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## యాదాద్రిలో కొనసాగుతున్న మహాకుంభ సంప్రోక్షణ

యాదాద్రి,మార్చి24: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నాలుగో రోజు ఆలయ ఉద్ఘాటన కార్యక్రమాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. మహాకుంభ సంప్రోక్షణ పర్వాల్లో భాగంగా పంచకుండాత్మక మహాయాగం నిర్వహిస్తున్నారు. పంచకుండాత్మక మహాయాగం ముగిశాక, మహాకుంభ సంప్రోక్షణ పర్వం నిర్వహించే సోమవారం నాడు కొండపైన బాలాలయం నుంచి ప్రధానాలయం వరకు ప్రతిష్ఠామూర్తుల శోభాయాత్ర ఉంటుందని ఆలయ ఈవో గీత తెలిపారు.యాదాద్రి పుణ్యక్షేత్రంలో ఆలయ ఉద్ఘాటన కార్యక్రమాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. మహాకుంభ సంప్రోక్షణలో భాగంగా పంచకుండాత్మక మహాయాగం నిర్వహిస్తున్నారు. బాలాలయంలో శాంతి పాఠం, చతుఃస్థానార్చన, మూలమంత్ర హవనం చేశారు. ప్రధానాలయంలో పంచవింశతి కలశ స్నపనం, నిత్యలఘు పూర్ణాహుతి చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు బాలాలయంలో సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, యగశాలలో ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధనలు, మూల మంత్ర హవనం నిర్వహిస్తారు. ప్రధానాలయంలో చతుఃస్థానార్చన గావించి ప్రతిష్ఠామూర్తులకు జలాధి వాసం చేపట్టి నిత్య లఘు పూర్ణాహుతితో ముగిస్తారు.

## హైకోర్టుకు కొత్తగా పదిమంది జడ్జీలు

ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్

హైదరాబాద్,మార్చి24: హైకోర్టుకు నూతనంగా నియమితులైన పది మంది న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీశ్ చంద్రశర్మ నూతన జడ్జిలతో ప్రమాణం చేయించారు. ప్రమాణం స్వీకారం చేసిన వారిలో కాసోజు సురేందర్, సూరేపల్లి నందా, ముమ్మినేని సుధీర్‌కుమార్, జువ్వాడి శ్రీదేవి, వెంకట శ్రవణ్‌కుమార్, జీ అనుపమ చ్రకవర్తి, ఎంజీ ప్రియదర్శిని, సాంబశివరావు నాయుడు, ఏ సంతోష్‌రెడ్డి, డాక్టర్ డీ నాగార్జున్ ఉన్నారు.కొత్తగా నియమితులైన పది మంది జడ్జిలతో హైకోర్టులో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరింది. ప్రస్తుతం 19 మంది జడ్జిలు సేవలు అందిస్తున్నారు. కాగా, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో 42 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉన్నది. అయితే హైకోర్టులో ఒకేసారి పది మంది న్యాయమూర్తులు నియమితులవడం ఇదే మొదటిసారి.

## నిరుద్యోగంపై చర్చకు టీఆర్ఎస్ పట్టు

**చర్చకు తిరస్కరించిన స్పీకర్ ఓంబిర్లా**
**నిరసనగా సభ నుంచి వాకౌట్ చేసిన ఎంపీలు**
**కేంద్రంతీరుపై మండిపడ్డ టీఆర్ఎస్ ఎంపీలు**

న్యూఢిల్లీ,మార్చి24: లోక్‌సభ నుంచి టిఆర్ఎస్ వాకౌట్ చేసింది.ఉద్యోగా భర్తీపై చర్చకు స్పీకర్ నిరాకరించడంతో వాకౌట్ చేసింది. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని ఎంపీ నామా నాగేశ్వర రావు అన్నారు. ఉద్యోగాల కల్పనలో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యపై లోక్‌సభ నుంచి టీఆర్ఎస్ ఎంపీలు వాకౌట్ చేశారు. అనంతరం టీఆర్ఎస్ ఎంపీలు మీడియాతో మాట్లాడారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ సర్కార్ ప్రకటించిందని, ఎనిమిదేండ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో వెల్లడించాలని ఎంపీ నామా నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. యువతను మోసంచేసేందుకే రెండు కోట్ల ఉద్యోగాలంటూ ప్రకటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రలో ప్రస్తుతం 16 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. విపరీతమైన నిరుద్యోగంతో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కల్పనపై కేంద్ర ప్రభుత్వం మాట్లాడటం లేదని ఎంపీ కే కేశవరావు అన్నారు. నిరుద్యోగంపై వాయిదా తీర్మానం ఇస్తే తిరస్కరించారని చెప్పారు. అతకుముందు దేశంలో రోజురోజుకి పెరుగుతున్న నిరుద్యోగం, ఉపాధి లేక యువత ఆత్మహత్యలపై చర్చించాలని కోరుతూ టీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత ఎంపీ నామా నాగేశ్వర రావు వాయిదా తీర్మానం ఇచ్చారు. దేశంలో నిరుద్యోగ యువతకి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రధాని మోదీ గతంలో ఇచ్చిన హామీని అమలు పరచాలని డిమాండ్ చేశారు. దేశ యువతను ఇబ్బనీదులకి గురిచేసే కీలక అంశాలపై చర్చ జరపాలని నామ కోరారు. వాయిదా తీర్మానం నోటీస్‌పై చర్చకు స్పీకర్ అనుమతించక పోవడంతో టీఆర్ఎస్ ఎంపీలు వాకౌట్ చేశారు. టీఆర్ఎస్ పక్ష నేత నామా నాగేశ్వర రావు లోక్‌సభలో వాయిదా తీర్మానానికి సంబంధించిన నోటీసును ఇచ్చారు. దేశంలో ప్రబలిపోతున్న నిరుద్యోగం, నిరుద్యోగ యువత చేసుకుంటున్న ఆత్మహత్యలపై చర్చను కోరుతూ ఆయన వాయిదా తీర్మాన నోటీసులిచ్చారు. దేశంలో రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని, ఇచ్చిన వాగ్దానం అమలు తీరుపై చర్చ జరపాలని ఎంపీ నామా నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో ఎంపిలు కేశవరావు, కొత్త ప్రభాకర్ రెడ్డి తదిరతులు పాల్గొన్నారు.

# కరెంట్ ఛార్జీల పెంపు దారుణం

## విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలపై అధిక భారం
## పాతబస్తీలో బిల్లులు వసూలు చేసే దమ్ములేని ప్రభుత్వం
## నేడు రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బండి సంజయ్ పిలుపు

హైదరాబాద్,మార్చి24: తెలంగాణ ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలపై అధిక భారం మోపారన్నారు. డిస్కంలకు రూ.48 వేల కోట్ల బకాయిలు చెల్లించక పోవడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ శాఖలు వాడుకునే విద్యుత్‌కు బిల్లులు చెల్లించడంలేదని... మరోవైపు పాతబస్తీలో బిల్లులు వసూలు చేసే దమ్ము లేదని యెద్దేవా చేశారు. ఈ లోటును పూడ్చుకు నేందుకు ప్రజలపై భారం మోపడం సరికాదన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు బీజేపీ పోరాడు తుందని స్పష్టం చేశారు. దీనిపై శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని బండి సంజయ్ పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి పోయే కాలం దాపురించిందని, అందుకే ప్రజలపై కరెంట్ ఛార్జీల భారం మోపుతోందని బండి సంజయ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ ఛార్జీలను పెంచడాన్ని వ్యతిరేకిస్తూ బండి సంజయ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కరెంట్ ఛార్జీల పెంపుతో రాష్ట్ర ప్రజలపై ఏకంగా 6 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపడం దారుణమన్నారు. పాతబస్తీలో కరెంటు బిల్లులు వసూలు చేయడం చేతగాని కేసీఆర్ ప్రభుత్వం ఆ భారాన్ని సామాన్యులపై మోపడం అన్యాయమని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కమ్‌లకు రూ.48 వేల కోట్ల బకాయిలు ఇంతవరకు చెల్లించకపోవం దారుణమన్నారు. అట్లాగే డిస్కంలకు వినియోగదారులు చెల్లించాల్సిన కరెంట్ బకాయిలు రూ.17 వేల కోట్లుండగా.. అందులో ప్రభుత్వ శాఖలకు చెందిన బకాయిలే రూ.12,598 కోట్లు ఉండటం మరీ దారుణమన్నారు. కరెంట్ ఛార్జీల పెంపుతో ప్రజలకు షాకిచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు షాకిచ్చే రోజు దగ్గరపడిందన్నారు. కరెంట్ ఛార్జీలు తగ్గించేవరకు బీజేపీ పోరాడుతుందని, అందులో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కరెంటు ఛార్జీల పెంపుపై ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



### గిరిజనుల సమస్యలపై అవగాహన లేని కేంద్రమంత్రి

మహబూబాబాద్,మార్చి24: గిరిజనుల సమస్యలపై అవగాహన లేని వారు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రిగా ఉండడం ఈ దేశ గిరిజనుల దురదృష్టమని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్షకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మహబూబాబాద్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మంత్రి మాట్లాడారు.2015 నుంచి తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల రిజర్వేషన్ల పెంపు కోసం పని చేస్తూ.. 2017లో శాసనసభ లో తీర్మానం చేసి బిల్లును కేంద్రానికి పంపించాం. దానిపై నిరంతరం అడుగుతుంటే పార్లమెంటు సాక్షిగా బిల్లు పంపలేదని పచ్చి అబద్దాలు చెబు తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. గిరిజనులను పట్టించుకోని కేంద్రమంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో నాడు రాష్ట్రం అంతటా తిరిగిన ఉద్యమ సారథి కేసీఆర్ రానున్న తెలంగాణలో 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పారు. గిరిజనుల రిజర్వేషన్ల పెంపుపై 2015 మార్చి 3వ తేదీన జీఓ. ఎం. ఎస్ నెంబర్ 5 పేరుతో రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ చెల్లప్ప నేతృత్వంలో ఒక కమిషన్ వేశారు. ఈ కమిషన్ గిరిజనుల రిజర్వేషన్లను 10 శాతం పెంచడానికి ప్రతిపాదిస్తూ 2016 డిసెంబర్ 8వ తేదీన తన నివేదికను సమర్పించిందన్నారు. డాక్టర్ చెల్లప్ప కమిషన్ చేసిన ప్రతిపాదనలు ఆమోదిస్తూ 2017 ఏప్రిల్ 15వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ క్యాబినెట్ తీర్మానం చేసింది. వెంటనే అసెంబ్లీ 7వ సెషన్ లో 2017 ఏప్రిల్ 16వ తేదీన ఈ బిల్లును తెలంగాణ ప్రభుత్వం ఆమోదించింది. వెంటనే 2017 మే 29వ తేదీన ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోరుతూ కేంద్ర హోమ్ వ్యవహారాల శాఖకు పంపించామన్నారు. ఇలా ఎన్నోసార్లు కేంద్రానికి లేఖలు పంపామన్నారు. గిరిజన వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. అప్పటి వరకు నిత్యం ఈ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు ఉధృతం చేసి, కేంద్రం మెడలు వంచి మన డిమాండ్లను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

## విద్యుత్ ఛార్జీలతో ప్రజలకు షాక్

ప్రభుత్వంపై మండిపడ్డ రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,మార్చి24: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల దగ్గర నుంచి మధ్యతరగతి వరకు ఎవ్వరినీ టీఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టడం లేదని మండిపడ్డారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో అందరికీ ప్రభుత్వం షాక్ ఇచ్చిందన్నారు. ఇటు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం డీజిల్, గ్యాస్,పెట్రోల్ వాతలు పెడుతోందన్నారు. దొంగేదొంగ అన్నట్టుగా పెట్రోల్ ధరల పెరుగుదలపై టీఆర్ఎస్ ఆందోళనలు చేయడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ గద్దె దిగడం ఖాయమన్న అర్థం వచ్చేలా బై బై కేసీఆర్ అంటూ రేవంత్ ట్విట్టర్ లో హాష్ ట్యాగ్ జత చేశారు. ఇదిలావుంటే తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లపై రైతులు ఆందోళనకు గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పేర్కొన్నారు. వరి కొనుగోళ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయన్నారు. కేంద్రంపై సీఎం కేసీఆర్ రాజకీయ పట్టుదలకు పోవద్దన్నారు. కొనుగోళ్లు ఆలస్యం చేయడంతో దళారులు లాభపడుతున్నారన్నారు. కేసీఆర్ తక్షణమే రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వీహెచ్ డిమాండ్ చేశారు.

## పెట్టుబడిదారుల కొమ్ము కాస్తోన్న మోడీ

సూర్యాపేట,మార్చి24: కేంద్రంలోని మోదీ సర్కార్ పెట్టుబడిదారుల కొమ్ము కాసేందుకే పరిమితం అయిందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆరోపించారు. పెరిగిన వంట గ్యాస్,డీజిల్ ధరలు ఆ వర్గాల ప్రయోజనాలు కాపాడేందుకే నంటూ ఆయన మండిపడ్డారు. వంట గ్యాస్, డీజిల్ ధరలు పెంచించేందుకు నిరసనగా ఉద్యమించాలని సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు సూర్యాపేట పట్టణంలో మహిళలు పెద్ద ఎత్తున స్పందించారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలు మట్టి కొట్టుకు పోయాయన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజల జేబులను ముఖ్యమంత్రి కేసీఆర్ నింపుతుంటే అవే జేబులకు మోదీ ప్రభుత్వం చిల్లులు పెడుతుందంటూ ఎద్దేవాచేశారు. పెరిగిన ధరలకు నిరసనగా నియోజకవర్గ కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలి అంటూ సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపు నిచ్చిన కొద్ది సమయంలోనే మహిళలు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడం వారిలో వెల్లి విరిసిన చైతన్యానికి నిదర్శనమన్నారు.

## వంగర గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**భీమదేవరపల్లి మార్చి 24 (ప్రజామంటలు):** తెలంగాణ గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వంగరలోని డాక్టర్ పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాల, కళాశాలల ప్రిన్సిపాల్ సురేఖ ఒక ప్రకటనలో తెలియజేశారు. వంగర కళాశాలలో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో సీట్లు ఉన్నాయని తెలిపారు. tsrj dc. cgg.gov.in వెబ్సైట్‌లో దరఖాస్తు చేసు కోవాలని పేర్కొన్నారు. ప్రతిభ ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యా బోధనతో పాటు ఐఐటీ, నీట్ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## చల్లా రామ్ రెడ్డి మరణం

### వామపక్ష, ప్రజాతంత్ర శక్తులకు తీరని లోటు

**జనగామ మార్చి 24 (ప్రజామంటలు):** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు చల్లా రాంరెడ్డి (100) మృతి చెందారు. భౌతికాయానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డితో పాటు పార్టీ శ్రేణులు



పాల్గొని సందర్శించి పూలమాల వేసి సంతాపం ప్రకటించి నివాళులు అర్పించారు. గత కొంత కాలంగా ఆనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జనగామ గడ్డ పై నుంచే ప్రారంభమైంది, ఈ పోరాటంలో భైరాంపల్లి గ్రామానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉంది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సమయంలో భైరాంపల్లి గ్రామం ముఖ్యపాత్ర పోషించారు. పార్టీ జిల్లా నాయకులు ఇర్రి అహల్య, బోట్ల శేఖర్, పట్టణ నాయకులు బోట్ల శ్రీనివాస్, ఆర్ మీట్యా నాయక్, జె. ప్రకాష్, బి. చందు నాయక్, కె లింగం, ఎ. సురేష్ నాయక్, గణేష్ నాయక్, ఎం.డి. మునీరు పాషా, పి. శ్రీకాంత్ పాల్గొని నివాళులు అర్పించారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన జెడ్పీ చైర్మన్

**చిల్పూర్ మార్చి 24 (ప్రజామంటలు):** మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో కేంద్ర ప్రభుత్వ హద్దు పద్దు లేకుండా పెంచుతున్న గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలకు వ్యతిరేఖంగా రాష్ట్రవ్యాప్తంగా జెడ్పీ చైర్మన్ & టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంపత్ రెడ్డి. ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేపట్టి పార్టీ శ్రేణులకు టీఆర్ఎస్ అధినేత సిఎం



కేసిఆర్ పిలుపు మేరకు చిన్నపెండ్యాల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, యంపిటిసిల ఫోరం అధ్యక్షులు రవీందర్, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు హరిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజన్ బాబు, నియోజకవర్గ నాయకులు వెంకట్ స్వామి, సమ్మయ్య, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## తాపాల లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

**భీమదేవరపల్లి మార్చి 24 (ప్రజామంటలు):** మండలంలోని మల్లారం గ్రామంలోని తాపాల లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మార్చ్ 26 నుండి 28 మూడు రోజుల పాటు అనగా ఏకాదశి సోమవారం ఉదయం 11-11 ని.లకు తాపాల లక్ష్మి నరసింహస్వామి దేవాలయ శిఖర, గరుడ ప్రతిష్ఠ మహోత్సవము మరియు స్వామి వారి కళ్యాణం జరుపబడునని చాడ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో



శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్ధేశ్వర మహారాజ్ పాల్గొంటారని, వారి దివ్య ప్రవచనం, బొట్టు పెట్టు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## కొత్తకొండలో జిల్లా స్థాయి జూనియర్ బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ సెలెక్షన్స్

**భీమదేవరపల్లి మార్చ్ 24 (ప్రజామంటలు):** మండల కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా స్థాయి జూనియర్ బాల, బాలికల కబడ్డీ టోర్నమెంట్ మరియు సెలెక్షన్స్ ను ఈ నెల 27 న, ఉదయం 9.00 గంటలకు కొత్తకొండ హై స్కూల్ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నట్లు భీమదేవరపల్లి మండల కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి గౌడ్ తెలిపారు. ఈ టోర్నమెంట్‌కి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ యం.డి. ఆజిజ్ ఖాన్ మరియు జిల్లా అధ్యక్షులు ఆకుల సారంగపాణి హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, డేట్ ఆఫ్ బర్త్ ప్రూఫ్ అనగా 2003 జనవరి 1 తరువాత పుట్టి ఉండవలెనని, బాలుర బరువు 70 కిలోలు, బాలికల బరువు 65 కిలోల లోపు వున్నా వారు అర్హులు అని భీమదేవరపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజ్ కుమార్, పి. సునీల్ కుమార్ లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచే జట్లకు ప్రథమ, ద్వితీయ, బహుమతులు అందచేయనున్నారు. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను వచ్చే నెల ఏప్రిల్ 9 నుండి 11 వరకు సిరిసిల్లలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అవుతారు అని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ కి సీనియర్ క్రీడాకారులు మరియు అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పి.డి. లు మరియు పీఈటిలు పాల్గొననున్నారు.



సాక్షి ప్రీమియం లీగ్ సీజన్ 3 లో భాగంగా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో సాక్షి దిన పత్రిక యామాన్యం నిర్వహిస్తున్న సెమీ ఫైనల్ క్రికెట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించిన రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి

### జానపద నృత్యంలో రాణిస్తున్న

## కళాకారిణి గొలనుకొండ చైతన్య

జానపద నృత్యం, అభినయం పాటలకు ప్రాణం పోసే సాహిత్యం ఇవ్వన్ని తోడైతే ప్రేక్షకులు మైమరచిపోతారనడంలో సందేహం లేదు. ఉల్లాసం నింపేది నృత్యం, ఉత్సాహపరిచేది



నృత్యం. అ క్షణం ఆనందడోలికల్లో తెలిపోజేసే బలమైన సాధనం జానపద నృత్యం. రంగస్థలం, వేదిక, దృశ్య శ్రవణ ఏ సాదనమైన జానపద నృత్యం ప్రత్యక్షంగా వీక్షిస్తుంటే... పొందే మానసిక తృప్తి వర్ణించలేము. అలాంటి జానపద నృత్యాల ప్రదర్శనలు యిస్తూ జానపద కళారంగంలో రాణిస్తున్న కళాకారిణి గొలనుకొండ చైతన్య. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో చక్రపాణి, కలమ్మ దంపతుల కూతురు చైతన్య. డిగ్రీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి రాగసుద జానపద సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు, కవి, కళాకారులు గజవెల్లి ప్రతాప్ బృందం లో సభ్యురాలిగా జానపద నృత్య ప్రదర్శనలు దేశవ్యాప్తంగా ప్రదర్శిస్తున్నారు. అలాగే మునిగాల రజిత బృందంలో సభ్యురాలిగా కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వ అనుమతితో ప్రభుత్వ పథకాలు ప్రచారం చేస్తున్నారు.

**నిరుపేద కుటుంబ నేపథ్యం కలిగిన చైతన్య కమ్యూనిస్టు నాయకులు.**

చక్రపాణి రెండవ కూతురు. తండ్రి వృత్తిరీత్యా భవన నిర్మాణ తాపీ మేస్త్రి ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగా లేనందువల్ల ప్రోగ్రామ్ ద్వారా వచ్చిన డబ్బులతో ఇంట్లో సహాయమందిస్తుంది. జానపద పాటలకు తగ్గట్టు ముఖ అభినయం చేయడంలో అందెవేసిన చేయి. శ్రోతల్ని ఆకట్టుకొనే ఆహార్యం చైతన్య స్వంతం. తెలంగాణ రాష్ట్ర తొలి ఆవిర్భావ వేడుకల్లో చైతన్య నృత్య ప్రదర్శన ఇచ్చారు. 2014 లో అప్పటి రవీంద్ర భారతి డైరెక్టర్ రాళ్ళబండి కవితా ప్రసాద్ మొట్టమొదటి బతుకమ్మ వేడుకల్లో రజిత బృందంలో అత్యుత్తమ ప్రదర్శన అద్భుతంగా చేశారు. 2015 గోదావరి పుష్కరాలు, 2016 కృష్ణా పుష్కరాల్లో భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ రాష్ట్రం ఎంతోకన్నుల పండుగగా నిర్వహించిన కార్యక్రమం, మహబూబ్ నగర్ జిల్లా కృష్ణా బ్యారేజ్ వద్ద ప్రదర్శనలు ఇచ్చారు. ప్రపంచ తెలుగు మహాసభలో జనగామలో అప్పటి కలక్టర్ శ్రీదేవసేన చేత ప్రశంస పత్రం అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రమే కాకుండా గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, హర్యానా, ఢిల్లీ లాంటి పలు రాష్ట్రాల్లో వందలాది ప్రదర్శనలు యిచ్చారు. సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం గేయ నాటక విభాగంలో జనగామ జిల్లా నుండి గుర్తింపు పొందిన రజిత ది ఏకైక బృందంలో చైతన్య పలు ప్రదర్శనలు ఇచ్చి ప్రతిభ కనబరిచారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నాయిని నరసింహా రెడ్డి, కడియం శ్రీహరి, స్వామి గౌడ్, అజ్మీర చందూలాల్, వేముల ప్రశాంత్ రెడ్డి , ఆర్ కృష్ణయ్య, మాగంటి గోపీనాథ్, బండారు దత్తాత్రేయ, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య లాంటి ఎందరో ప్రముఖుల మన్ననలు పొందింది. దూరదర్శన్ యాదగిరిలో జానపద నృత్య ప్రదర్శనలు, ఆల్ ఇండియా రేడియో హైదరాబాద్, వరంగల్ కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ నాటక విభాగంలో తెలుగు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. స్వచ్ఛ భారత్, బేటి బచావో బేటి పడావో, తల్లిపాల ప్రాముఖ్యత, అయోడిన్ ఉప్పు వాడకం, మరుగుదొడ్ల వాడకం, మిషన్ ఇంద్రధనస్సు, అంగన్ వాడీల ప్రాముఖ్యత, ఫసల్ బీమా యోజన, ముద్ర యోజన పోషణ అభియాన్, జల శక్తి, అభియాన్ ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలపై ప్రదర్శనలు యిస్తున్నారు. కళారంగంలో గజవెల్లి ప్రతాప్, మునిగాల రజిత, గట్టగల్ల సంజీవ, గడ్డం వంశి, వినోద్, రాగల్ల నరేష్, బాల్నె నీరజ, కూచిపూడి కిరణ్, చక్రాక రఘు ప్రోత్సాహం అందిస్తున్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథిలో కళాకారిణి ఉద్యోగం కొసం ఎదురు చూస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారంలో చైతన్య ఒక సమిద లాగా ఉపయోగపడుతుందని ఆశిద్దాం.

**గుడికందుల కృష్ణ**
**ప్రజామంటలు రిపోర్టర్**
**జనగామ**
**9440973305**

## సీపీఐ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**కరీంనగర్ మార్చి 24 (ప్రజామంటలు):** విద్యుత్ చార్జీల భారం ప్రజలపై వేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వ పతనం తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి పోనగంటి కేదారి హెచ్చరించారు. గృహ, వాణిజ్య





వినియోగదారుల పై 50 పైసలు పరిశ్రమలపై 1 రూపాయి భారం వేసే ఆలోచన విరమించుకోవాలని నగరంలోని కమాన్ చౌరస్తా వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ ను దగ్ధం చేయడం జరిగిందని కేదారి తెలిపారు. ఈ సందర్భంగా కేదారి మాట్లాడుతూ.... ఇప్పటికే డెవలప్ మెంట్ చార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారం వేసిన విద్యుత్ శాఖ ఏప్రిల్ 1 నుండి గృహ,వాణిజ్య,పరిశ్రమల వినియోగం పై భారం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటుందని దీన్ని ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేఖించాలని, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ సంస్థలను నిర్వీర్యం చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోందని దాన్ని వ్యతిరేకించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చూసిచూడనట్లు వ్యవహరించడం సరైంది కాదని, ప్రజలపై భారం వేసే ప్రభుత్వం చర్యలను సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని కేదారి పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ సంస్థ పునరాలోచన చేసి పేద,మధ్య తరగతి, సామాన్య ప్రజలపై భారం వేయకుండా విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన విరమించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేయనున్నట్లు కేదారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, టేకుమల్ల సమ్మయ్య, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బండ రాజిరెడ్డి, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, గన్నేరు వరం మండల సహాయ కార్యదర్శి చొక్కల్ల శ్రీశైలం, నాయకులు పున్నం కనకయ్య, పైడిపల్లి రాజు, చెంచల మురళి, మొలుగూరి అంజనేయులు, కేంసారం శ్రీనివాస్, ఓర్సు సంపత్ పాల్గొన్నారు.

## యువత అసాధ్యాలను సుసాధ్యం చేసుకోవాలి

### సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ. కరీం

**కరీంనగర్ మార్చి 24 (ప్రజామంటలు):** కరోనా తరువాత యువతీ యువకులలో మానసిక సమస్యల మూలాలు వాటి ప్రతికూల ప్రభావాల తీవ్రత ఎక్కువగా పెరిగిందని, యువత ఆందోళనకు గురి కాకుండా తమలోని నెగెటివ్ భావాలను





ఆసంభవాలతో జోడించకుండా అసాధ్యాలను సుసాధ్యం చేసుకునేందుకు కొత్తకోణంలో ఆలోచిస్తే వాటికి నూటొక్క పరిష్కార మార్గాలు కనిపిస్తాయని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ. కరీం అన్నారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు హైదరాబాద్ లోని సరోజినీనాయుడు వనితా మహా విద్యాలయంలో రాష్ట్ర నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ అధ్వర్యంలో యువతీ యువకులకు దేశ భక్తితోపాటు యువ పార్లమెంట్ అంశంపై బుధవారం రోజున అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ. కరీం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా దేశ భక్తి, మానసిక శ్రద్ధ, అస్తవ్యస్తమైన ఆలోచనలకు నిర్మూలన పద్దతులతోపాటు మానసిక సామర్థ్యాన్ని బలపరచే విజయ నియమాలను ప్రయోగాత్మకంగా వివరించారు.

అనంతరం సైకాలజిస్ట్ డాక్టర్ కరీం సేవ లను గుర్తించి నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ రాష్ట్ర డైరెక్టర్ ఏ.ఆర్.విజయ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సరోజిని నాయుడు వనితా మహా విద్యాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ శోభన దేశ్ పాండే, రిటైర్డ్ డైరెక్టర్ ఆర్.వెంక టేశం, హైదరాబాద్ జిల్లా యువజన అధికారి ఖుష్బూ గుప్త, కార్య క్రమ వ్యాఖ్యాత చంద్ర శేఖర్, యువజన అవార్డ్ గ్రహీతలు అనిల్, మహేందర్, మారుతి, తిరుపతి పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి

**జనగామ మార్చి 24 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు





సిపిఎం జనగామ జిల్లా ఆధ్వర్యంలో గురువారం జనగామ పట్టణంలోని నెహ్రూపార్క్ కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) జనగామ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ.... టారీఫ్ రేట్ల బహిరంగ విచారణలో పాల్గొన్న అనేక మంది ఛార్జీలు పెంచవద్దని, భారాలను ప్రభుత్వమే సబ్సిడీగా భరించాలని శాస్త్రీయంగా వివరించారని అన్నారు. బహిరంగ మార్కెట్‌లో అతి తక్కువకు లభ్యమవుతున్న విద్యుత్‌ను కొనకుండా, ఎక్కువ రేట్లకు వేలంలో పాడిన వారి దగ్గర కొనుగోలు చేస్తున్నారన్నారు. "ఆర్డర్ ఆఫ్ మెరిట్ డిస్పాచ్" ప్రకారం ఎసెండింగ్ విధానంతో విద్యుత్‌ను వినియోగించినచో నష్టాలు తగ్గుతాయని అన్నారు. కానీ ఎసెండింగ్‌కు బదులు డిసెండింగ్ ఆర్డర్‌ను విద్యుత్ శాఖ అమలు చేస్తున్నదన్నారు. ప్రభుత్వ విద్యుత్ జనరేషన్ కంపెనీల నుండి కాకుండా అధిక ధరలకు అమ్మే ప్రయివేటు జనరేషన్ కంపెనీల నుండి కొనుగోలు చేయడంతో ఛార్జీల భారాన్ని వినియోగదారులపై వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఇర్రి అహల్య, బోట్ల శేఖర్, పట్టణ నాయకులు బొట్ల శ్రీనివాస్, ఆర్ మీట్యా నాయక్, జె. ప్రకాష్, బి. చందు నాయక్, కె లింగం, ఎ. సురేష్ నాయక్, గణేష్ నాయక్, ఎం.డి. మునీరుపాషా, పి. శ్రీకాంత్ పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణం యావర్ రోడ్‌లో నూరు మసీదు దగ్గర నూతన "శ్రీ టిఫిన్స్ అండ్ బిర్యానీ సెంటర్"ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్

## పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలు వెంటనే తగ్గించాలి

### - మేయర్ సునీల్ రావు

**కరీంనగర్ మార్చి 24 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ గ్యాస్ ధరలకు నిరసనగా కరీంనగర్ పట్టణం తెలంగాణ చౌక్లో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 5 రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే సామాన్యుల నడ్డి విరిగేలా గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలు



పెంచడం అన్యాయమని, వెంటనే పెంచిన ధరలు తగ్గించి పేద ప్రజలకు ఉపశమనం కలిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరి శంకర్, కార్పొరేటర్లు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్, కరెంటు చార్జీల పెంపు

### రాష్ట్ర ప్రజలకు నరకం చూపిస్తున్న బిజెపి, తెరాస పార్టీలు

**కరీంనగర్,మార్చి 24 (ప్రజామంటలు):** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆరు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియగానే వంటగ్యాస్ సిలిండర్ ధరను పెంచి పేద సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపితే, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెరాస ప్రభుత్వం ఏమాత్రం ప్రజలపై కనికరం లేకుండా కరెంటు చార్జీలు పెంచడం దుర్మార్గమైన చర్య. కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం టాక్స్ లను తగ్గించి పెరిగిన ధరల ప్రభావం ప్రజలపై పడకుండా చూడాలి, కానీ అలా చేయకుండా, ప్రజల ఆర్థిక స్థితిగతులు వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా, చరిత్రలో ఇప్పటి వరకు



ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజలపై ఏకమొత్తంగా 5,596 కోట్ల భారాన్ని మోపి, కరెంటు చార్జీలు పెంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల జీవన విధానంపై కోలుకోలేని దెబ్బ తీస్తుంది, ఈ చర్యలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని కోరుతూ లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నాము అన్నారు.

## పురాతన కట్టడాలను పునఃనిర్మించాలి

### - కాంగ్రెస్ నేత జువ్వాడి డిమాండ్

**కోరుట్ల టౌన్ 24 (ప్రజామంటలు):** పురాతన కట్టడాలను పునః నిర్మించి పరిరక్షించాలని కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణ రావు డిమాండ్ చేశారు. పట్టణంలో అతీ పురాతన కట్టడమైన కోనేరు చెత్త చెదారంతో పేరుకు పోయిందన్నారు. కనీస ఆనవాళ్ళు కూడా కనిపించకుండా దుస్థితి దాపురించిందని మండిపడ్డారు. సంభందిత అధికారులు ప్రజాప్రతినిధులు



వెంటనే స్పందించి కోనేరును శిథిలావస్థకు చేరిన కోనేరు పునః నిర్మించి అభివృద్ధి చేసి కోరుట్ల పట్టణ ప్రజలకు పర్యాటక కేంద్రంగా అందించాలని కోరారు. అలాగే పరిసర స్థలం కబ్జాలకు గురౌతున్న పట్టించుకునే అధికారులు కరువయ్యారన్నారు. అధికారులు కబ్జాలకు గురైన స్థలలాను వెంటనే స్వాధీన పరచుకకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, మహిళ పట్టణ అధ్యక్షురాలు సోగ్రాభి, మ్యాకల నర్సయ్య, తుపాకుల బాజన్న, ఎంబేరి సత్య నారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్తా, వాసం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 28, 29 తేదీల్లో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

**తరిగొప్పుల మార్చి 24 (ప్రజామంటలు):** మార్చి 28, 29 రెండు రోజులు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మండల మరియు గ్రామల కార్మిక యునియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కేంద్రంలోని బిజెపి



ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశంలోని, రాష్ట్రంలోని జాతీయ, రాష్ట్రీయ కార్మిక, ఉద్యోగ సంఘాలు కలిసి రెండు రోజుల సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని అన్నారు. ఇందులో భాగంగా మండల లోని కార్మికులు సమ్మె భాగస్వామ్యంతో నిర్ణయించిందని తెలిపారు. పారిశ్రామిక వివాదల చట్టం 1947 సెక్షన్ 22, సబ్ సెక్షన్ (1) అనుసరించి, మానిటైజేషన్ పైపు లోప్ రద్దు చేయాలని, కాంట్రాక్టు విధానం రద్దు చేసి కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సంఘటితంగా కార్మికులను యూనివర్సల్ సోషల్ సెక్రటరీ స్కీమును ప్రవేశపెట్టాలి. ఈ కార్యక్రమంలో జాల్లీ సిద్ధిరాములు, జాగిరు రాజకొమురయ్య, రవి, స్వప్న, మల్లయ్య, దినేష్, యాదమ్మ, ఎల్లయ్య, శీను పాల్గొన్నారు.



## నిరుపయోగంగా వైకుంఠ ధామం

### పాలకులు, అధికారుల తీరుతో రూ. 12 లక్షలు వృధా

**కోహెడ మార్చి 24 (ప్రజామంటలు):** తెలంగాణా ప్రభుత్వం లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠ ధామం నిరుపయోగంగా మారిన సంఘటన హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం మైసంపల్లి గ్రామంలో జరిగింది. వివరాల్లో కి వెళితే ఎన్జిపి నిధుల నుండి సుమారు 12 లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంతధామం ప్రారంభానికి నోచుకోక నిరుపయోగంగా మారింది. ఈ వైకుంఠ ధామంలో నీటి సౌకర్యం కల్పించక పోగా, ప్రభుత్వ పాఠశాలకు అతి సమీపంలో నిర్మించడం గమనార్హం. ప్రస్తుతం ఉన్న స్మశాన వాటిక మంచి నీళ్ళ భావికి అతి దగ్గరలో ఉండటం వల్ల ఆ శవాల ధూళి, బూడిద ఆ భావిలో పడి మంచి నీళు ్ళ కలుషితం అయ్యి గ్రామస్థులు రోగాల భారిన పడుతున్నారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి నూతన వైకుంఠధామం ప్రారంభానికి తగిన చర్యలు తీసుకోవాలని, ఈ విధంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం పట్ల సర్పంచ్, కార్యదర్శి పై గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, ప్రజల ప్రాణాలకు ముప్పు : జువ్వాడి కృష్ణరావు

**ధర్మపురి, మార్చి 24 (ప్రజామంటలు):** మండలం తిమ్మాపూర్ నుండి మద్దూనూర్ వెళ్లే రోడ్డు మార్గంలో నడి రోడ్డు మీద ఇసుక మరియు కంకర ని రోడ్డు మార్గంలో పోసి ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అని కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణ రావు అన్నారు. ఆలయ రోడ్డు మరమ్మతులు కోసం అని కొత్తగా కాంట్రాక్టు దక్కిచుకున్న వ్యక్తి కనీస అవగాహన లేకుండా మెయిన్ రోడ్డు మీద పోయడం ఏమిటి అని



పక్కన ఖాళీ స్థలం చాలా ఉన్న రోడ్డు మీద పోయడం ఎంత వరకు కరెక్ట్ అని అన్నారు. తక్షణమే రోడ్డు మీద ఉన్న ఇసుక కంకర ని తీసివేయలని సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ మీద చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణ రావు అన్నారు.

## పేరుకే వార్డు మెంబర్లు, కనీస గుర్తింపు లేదు : దండిగాపు మల్లేష్

**రుద్రంగి మార్చి 24 (ప్రజామంటలు):** గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కారంలో గ్రామాభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తున్న వార్డు సభ్యులకు ప్రత్యేక నిధులు, విధులు, హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వార్డు మేంబర్స్ ఫోరం ఉపాధ్యక్షుడు దండిగాపు మల్లేష్ మాట్లాడుతూ.... తెలంగాణ ఏర్పడ్డ తర్వాత సిఎం కెసిఆర్ ఆశయల మేరకు గ్రామ అభివృద్ధి లో కీలకపాత్ర పోషిస్తున్న వార్డు సభ్యులను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. సీఎం నుంచి, ఎమ్మెల్యే నుంచి గ్రామ స్థాయి లో సర్పంచలు, ఎంపీటీసీ లకు ఇచ్చిన విధంగానే



గౌరవ వేతనాలు ఇవ్వడంతో పాటు, ప్రత్యేక అభివృద్ధి నిధులను కేటాయించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 12751 గ్రామ పంచాయితీ లు ఉండగా 113380 ఉన్నాయి అని అన్నారు. గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారించడంలో వార్డు మెంబర్లు కీలకపాత్ర పోషించారు. గత 70 సంవత్సరాలుగా వార్డు మేంబర్స్ ఉనప్పటికి సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## నీరజకు మహిళా రత్న అవార్డు

**సికింద్రాబాద్ మార్చి 24 (ప్రజామంటలు):** తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విశేష సేవలు అందించిన మహిళలకు మహిళా రత్న అవార్డులను ప్రధానం చేశారు. మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో సంఘ సేవకులు కొత్త నీరజ ముదిరాజ్ కు మహిళ రత్న అవార్డును అందచేశారు. నీరజ గత 1995 నుంచి 2005 వరకు బాలజ్యోతి చైల్డ్ లేబర్ స్కూల్ లో టీచర్ గా సేవలు అందించారు. అలాగే 50 కిపైగా మహిళా పొదుపు గ్రూప్ లను ఏర్పాటు చేసి, అనేక మంది




మహిళలకు స్వయం ఉపాధి పథకాలకు నిధులు మంజూరీ చేయించారు. అలాగే కరోనా పాండమిక్ లో నిరుపేదలకు నిత్యవసరాల వస్తువులు, మాస్కులు, శానిటైజర్లు అందచేసి, అందరికి ఆదర్శంగా నిలిచిన నీరజ కు అవార్డ్ రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంస్థ ఫౌండర్, ప్రెసిడెంట్ డా. ఎం. రాజనారాయన్ ముదిరాజ్, ఛైర్ పర్సన్ డా. జయసుధ చౌదరిలు పాల్గొన్నారు.

## సూక్ష్మస్థాయిలో దళిత బంధు పథకం పరిశీలన

**జనగామ మార్చి 24 (ప్రజామంటలు):** దళిత బంధు పథకం అమలులో అధికారులు సూక్ష్మ స్థాయిలో పరిశీలించి అవగాహనకు రావాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని పాలకుర్తి నియొకవర్గ దళిత బంధు పథకం గ్రౌండింగ్ లో సూక్ష్మ స్థాయి పరిశీలన కార్యక్రమాన్ని



సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పాలకుర్తి నియోజకవర్గం లోని కొడకండ్ల మండలం రామన్నగూడెంలో ఎంపికైన 15 మంది లబ్ధిదారులు దేవరుప్పుల మండలం బంజర గ్రామంలో ఎంపికైన 15 మంది లబ్ధిదారులు పాలకుర్తి మండలం తీరంలో ఎంపికైన 20 మంది లబ్ధిదారుల స్థితిగతులను అధికారుల ద్వారా కలెక్టర్ తెలుసుకున్నారు. అదేవిధంగా ఆ మండలాలలో ప్రాధాన్యత గల ఉపాధి పై అధికారులతో చర్చించారు పాడి పరిశ్రమ కోళ్ల పరిశ్రమ వంటివి ఏర్పాటుకు మేకలు గొర్రెలు పెంపకానికి గల వసతులను సమీక్షించారు. మినీ డైయరీ ఫామ్ ల ఏర్పాటుకు లబ్ధిదారులు ముందుకు వస్తే ప్రోత్సహించాలన్నారు.

# రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్న సీఎం

### బిజేపీ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు

**జగిత్యాల మార్చి 24 (ప్రజామంటలు):** వరి వేస్తే ఊరేనని ధాన్యం కొనబోమని ప్రకటించిన సీఎం కేసీఆర్ రైతులను అడ్డం పెట్టుకొని కొత్త నాటకానికి తెరలేపాడని, పెంచిన కరెంటు చార్జీల సెగ ఎక్కడ తలుగు తుందోనని కేంద్రంపై పోరాట డ్రామా మొదలెట్టడాని బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న దాన్యం కొనుగోలు ప్రక్రియను కాదని కొత్త రాజకీయ ఎత్తుగడకూ కేసీఆర్ శ్రీకారం చుడుతున్నాడని అన్నారు. గత సంవత్సరం అక్టోబర్ నవంబర్ నుంచి రైతులు పండించిన పంటను కొనకుండా కేసీఆర్ స్వార్థ రాజకీయం కోసం రైతులను దిక్కుతోచని స్థితికి దిగజార్చాడన్నారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ రాతపూర్వకంగా మేము బాయిల్డ్ రైస్ కాకుండా ఏ రైస్ అయిన కొంటాము ఎంత ఇస్తే అంతా కొంటాము అని చెపుతున్న కూడా పదే పదే కేసీఆర్ ఉల్టా రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకునేందుకు కుట్రలు చేతున్నాడన్నారు. 2014 కు ముందు ఉన్న ధాన్యం కొనుగోలు కంటే ఇప్పుడు 600% కొనుగోలు పెరిగిందని ఇది వాస్తవం కాదా? అని జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ రావు ప్రశ్నించారు. కేసీఆర్ పదే పదే అంటుంటారు మాది రైతు ప్రభుత్వం అని మరి 1200 కోట్లు ధాన్యం కొనుగోలుకు కేటాయిస్తే ఎటువంటి ఇబ్బంది ఉండదనే విషయం కేసీఆర్ కు తెల్వదా, దేశం లో ఎక్కడలేని గందరగోళం ఒక్క తెలంగాణలోనే ఎందుకు వస్తుందో కేసీఆర్ పునరాలోచించుకోవాలన్నారు. వడ్ల కొనుగోలు చెయ్యం అని ఎప్పుడు కూడా కేంద్రం చెప్పలేదని దశాబ్దాలుగా జరుగుతున్న ప్రక్రియకు కొత్త రకం పథకంతో రైతులను గందరగోళం గురి అవుతున్న ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా పరిష్కరించాల్సింది పోయి రోజుకో మాటతో తప్పుడు దారిలో పోతు రైతులకు ఇబ్బంది పెట్టడం దారుణమని సత్యనారాయణ రావు అన్నారు. కేసీఆర్ కు ముందు చూపు లేకపోవడంతో అన్ని రంగాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని అ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు విమర్శించారు. విద్యుత్ చార్జీలు పెంచుతున్నందున వీటి ప్రభావం ప్రజల్లో ప్రత్యక్షంగా పడుతున్నందున ప్రజల్లో వ్యతిరేకత వస్తుంది అని వడ్ల రాజకీయం, రైతు ఉద్యమం అంటూ ప్రజలను తప్పుదోవ




పట్టిస్తున్నటు ప్రజల కు అర్థమయ్యిందని ఈ విషయం ఇంకా ముఖ్యమంత్రికి అర్థము కాలేదన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు కు అలవాటుపడిన కేసీఆర్ మీరు వడ్ల రాజకీయాలు అడ్డం పెట్టుకొని బీజేపీని దెబ్బతీయడానికి తప్పా రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఏవి లేవని తెలంగాణ రైతులకు అర్థమవుతోందని అన్నారు. కేంద్రం కొంటాము అని చెప్పిన కూడా ఇది వరకు ఇచ్చే ధాన్యాన్నే ఇంకా ఇవ్వలేదు మల్లి రైతుల పట్ల మీ ద్వేషమేంది మీరు చేసేది బ్రోకరిజమే కదా ఆ బ్రోకరిజామ్ లో మీకు కేంద్రం కమిషన్ ఇస్తుంది కదా ప్రతి పైసా కేంద్రమే ఇస్తుంది మరి రైతులను ఎందుకు ఇలా ఇబ్బంది పెడుతున్నావు అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ రైతుల లాభం కోసం శ్రమించాలని రైతులను అడ్డం పెట్టుకొని చేసే రాజకీయాలు మానుకోవాలని లేకుంటే రైతులు తిరుగుబాటు తప్పదని సత్యనారాయణ రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ, ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనాయణ, ఓ బిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, పట్టణ అధ్యక్షులు వీరభత్తిని అనిల్, ఉపాధ్యక్షులు ఠాకూర్ పవన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు పెంచొద్దు

# పేద ప్రజలపై పెను భారం మోపొద్దు

**హుస్నాబాద్ మార్చ్ 24 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నుండి యాభై శాతం విద్యుత్ చార్జీల పెంచు తామంటు ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో భారత




కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హుస్నాబాద్ మండల సమితి ఆధ్వర్యంలో గురువారం హుస్నాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ముందు టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కేసిఆర్ ప్రభుత్వానికి పేద, మధ్యతరగతి ప్రజల బాధలు, గోడు వినడం, ఏమాత్రం కనబడడం లేదని మండిపడ్డారు. విద్యుత్ చార్జీల పెంపు విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసుకోని తక్షణమే ఉపసంహరించుకోవాలనీ గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మెండి వైఖరితొ ఉంటు విద్యుత్ చార్జీల పెంచితే గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి పట్టిన గతే కేసిఆర్ ప్రభుత్వానికి పడుతుందని సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు మరింత ఉధృతం చేసి టిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలను చైతన్య పరుస్తూ, విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. అనంతరం హుస్నాబాద్ డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి వై. దేవేంద్ర కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేశ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజివరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల కుమారస్వామి, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజు కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె సుజిత్ కుమార్, ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతకింది కుమార్, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, పూదరి రఘుపతి, వంగోజు భాస్కరా చారి, ఇంద్రాల మల్లయ్య, ఇజ్జగిరి కిష్టయ్య, అయిలేని నర్సిరెడ్డి, కందుకూరి శ్రీనివాస్, పిన్నె రమేష్, బిచ్చాల శ్రీనివాస్, మౌటం బాలయ్య, తోట అయిలయ్య, ఎఐఎస్ఎఫ్ నాయకులు మహ్మద్ సైపాన్, యాస బోయిన సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ రవి

**జగిత్యాల మార్చి 24 (ప్రజామంటలు):** ఉద్యోగాల పోటీ పరీక్షలకు కోసం సిద్ధమయే నిరుద్యోగులు జిల్లాలోని గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రవి కోరారు. గురువారం జగిత్యాల, కొరుట్ల, మెటపల్లి లలోని గ్రంథాలయాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేసే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటుందని, నూతనంగా 80 వేలకు పైగా పోస్టులను భర్తీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ నోటిఫికేషన్లు త్వరలో రానున్న నేపథ్యంలో ఉద్యోగార్థులు గ్రంథాలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. నూతన గ్రంథాలయ నిర్మాణానికి స్థలం ఎంపిక ప్రక్రియ కొనసాగు తుందని, ఉద్యోగ నోటిఫికేషన్ లో నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదా ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా కనీస మౌలిక వసతులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని త్రాగునీరు, స్టడీ చైర్, టాయిలెట్స్ వంటి కనీస మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం మరో ప్రాంతంలో 5 కంప్యూటర్లు అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ ఉద్యోగ పరీక్షల్లోలో మంచి ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి మాధురి సంబంధిత అధికారులు



తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. డైయరీ ఫామ్‌లుకు ఎక్కువగా దరఖాస్తులు వస్తే మిల్క్ సేకరణ సెంటర్లు కూడా ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందన్నారు. సెంట్రింగ్ సిమెంట్ మిక్సర్ వంటి ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. బ్యాంక్ అధికారులు లబ్ధిదారులు ఖాతాలను ప్రారంభిస్తూ ఈ పథకం అమలుకు కృషి చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక చేసుకున్న పథకాన్ని బట్టి షెడ్ ఏర్పాటుకు మినీ సూపర్ మార్కెట్ క్లాత్ షాప్ వంటివి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు యూనిట్ల వారీగా విభజించి నివేదికలు అందజేయాలన్నారు మిల్క్ డైయరీల ఏర్పాటుకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ రామ్ రెడ్డి ఆర్డివోలు మధుమోహన్, కృష్ణవేణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే లక్ష్యంగా బిసి కులాల జన జాగరణ సమావేశం

**ఇబ్రహీంపట్నం మార్చి 24 ( ప్రజామంటలు):** కోరుట్ల స్థాయి బీసీ కులాల ఐ కృవేదిక ఆధ్వర్యంలో నేడు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో జరిగిన జాగరణ సమావేశానికి గ్రామంలోని బీసీ



యువత మరియు మేధావులు పెద్దయెత్తున పాల్గొన్నారు. సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన లింగంపెల్లి నరేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా పరంగా అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ బీసీలకు విద్య, ఉద్యోగ ఉపాధి రంగాలతో పాటు రాజ్యాధికార వాటా దక్కకపోవడం విచారకరమన్నారు. జనాభాలో 52% ఉన్నప్పటికీ ఇప్పటికి రాజ్యాధికారానికి దూరంగ ఉండి, మండల్ కమీషన్ రిపోర్ట్ పూర్తి స్థాయిలో అమలు చేయించుకునే స్థితిలో లేమంటే అది మన అనైక్యత అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కుల జనాభా లెక్కలు అధికారికంగా వెంటనే చేపట్టి జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు బీసీ యువత యాచించకుండా రాజ్యాధికారమే లక్ష్యయంగా ముందుకు సాగాలని, పార్టీలకు అతీతంగా యేరులై పారుతున్న బీసీ కులాలు ఒక్కటై ఉద్యమించాలని, జనాభాలో 0.5% లేని వర్గాల నుండి రాజాధికారాన్ని హస్తగతం చేసుకొనే దిశగా బీసీ లు ఐక్యం కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సమావేశానికి గ్రామంలోని వివిధ బీసీ కుల సంఘాల పెద్దమనుషులు మరియు బీసీ యువజన నాయకులు దయ్య రఘువీర్, కంతి రమేష్, రెబ్బటి రాజశేఖర్ యాదవ్, ఒద్దె సోమేశ్, భూసారపు శ్రీను, అజయ్, లింగారెడ్డి, నీరజ్, మణిదీప్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ దుస్తుల పంపిణీ

**ఇబ్రహీంపట్నం మార్చి 24 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బా గ్రామానికి చెందిన క్రికెట్ ఆటగాళ్లకు ప్రథమ చికిత్స నిపుణులు నేమూరి శ్రీధర్ సొంత డబ్బులతో క్రికెట్ ఆడే యువకులకు క్రీడ జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ యువకులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని రాణించాలని కోరారు. మండలంలోని ఎద్దండిలో జరిగే టోర్నమెంట్లో వరుస విజయాలు సాధించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో క్రికెట్ ఆటగాళ్లు పుప్పాల మధు, బోండ్ల అనిల్, మనీష్, కోటి శీను, బోండ్ల మహేష్, రాకేష్ నరేష్, హరీష్ బన్నీ, సాయి తేజ, ముద్దం నరేష్, తదితరులు పాల్గొన్నారు.





## గాంధీనగర్ పీఎస్ ఎదుట బీహారీల ఆందోళన

**సికింద్రాబాద్ మార్చి 24 (ప్రజామంటలు):** బోయిగూడలో బుధవారం జరిగిన ఫైర్ యాక్సిడెంట్‌లో చనిపోయిన తమవాళ్ళకు న్యాయం చేయాలని, నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిటీలోని పలు ప్రాంతాలకు చెందిన వందలాది మంది బీహారీలు గురువారం మద్యాహ్నం గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ చేరుకొని ఆందోళన చేశారు. అక్కడే ఉన్న డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ స్పందించి, నిందితులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని, బాధితులను ఖచ్చితంగా ఆదుకుంటామని హామినివ్వడంతో వీరంతా శాంతించి, వెనుదిరిగారు. భీమ్ ఆర్మీ తెలంగాణ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ సయ్యద్ అలీ అయాజ్ ఈసందర్భంగా గాంధీ నగర్ పోలీసులను కలసి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం త్వరగా అందే విదంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

## డాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి

### డీఎమ్ఈ డా.కె.రమేశ్రెడ్డి

### డీఎమ్ఈ ని కలిసిన టీజీజీడీఏ కొత్త కార్యవర్గం

**సికింద్రాబాద్ మార్చి 24 (ప్రజామంటలు):** ప్రభుత్వ డాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్టేట్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్( డీఎమ్ఈ ) డా. కె. రమేశ్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ



డాక్టర్ల అసోసియేషన్ గాంధీ యూనిట్ నూతన ప్రెసిడెంట్ డా. ఎస్ . రాజేశ్వర్ రావు, సెక్రటరీ డా. భూపేందర్ రాథోడ్ ఆధ్వర్యంలో కార్యవర్గ ప్రతినిధులు గురువారం డీఎమ్ఈ డా.కె.రమేశ్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి, మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గాన్ని డీఎమ్ఈ అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు డా. సుబోధ్, డా. రంగ, డా.సంజయ్, డా.జానకి, డా. రమాదేవి, డా. రవి, డా. రాంబాబు, డా.వినోద్, డా. భువనేశ్వరీ, డా.శ్వేత, డా. వంశీప్రియ, డా. రత్న, డా.అనిత, డా.గీత, డా.రాజేశ్ తదితరులు ఉన్నారు. త్వరలోనే టీజీజీడీఏ గాంధీ యూనిట్ నూతన కార్యవర్గం ప్రమాణాస్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రెసిడెంట్ డా.ఎస్.రాజేశ్వర్రావు తెలిపారు.

## కొనసాగుతున్న మొదటి విడత ఆంగ్ల శిక్షణ

**మల్యాల మార్చి 24 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని ఎన్. ఎస్. వి పాఠశాలలో మొదటి విడత ఆంగ్ల శిక్షణ నాలుగవ రోజు గురువారం కొనసాగించారు. ఈ ఉపాధ్యాయ శిక్షణ లో కొడిమ్యాల, మల్యాల, పెగడపల్లి మండలాల నుండి ప్రాథమిక పాఠశాలలో



బోధించే ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాలలో ఆంగ్ల విద్యా బోధన కొనసాగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం విడతల లో ట్రైనింగ్ ఇవ్వడానికి నిర్ణయించింది. మొదటి విడత నాలుగవ రోజు శిక్షణలో రిసోర్స్ పర్సన్స్ ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీషు బోధించే మెలకువలు, ఇంగ్లీష్ నైపుణ్యం, బృంద చర్చ, చిన్న చిన్నకథలు ఇంగ్లీష్ లో చెప్పడం, తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో కొడిమ్యాల, మల్యాల, పెగడపల్లి మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్, కోర్స్ డైరెక్టర్ సంపత్, రిసోర్స్ పర్సన్ లు లక్ష్మి, గౌతమి, రాజేంద్ర ప్రసాద్, సిఆర్పి లు తిరుపతి, రాజమల్లు, గంగాధర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.వి. డిగ్రీ విద్యార్థులు సెమిస్టరు ఫలితాలలో టాపర్

**జగిత్యాల మార్చి 24 (ప్రజామంటలు):** శాతవాహన విశ్వవిద్యాలయం మంగళవారం ప్రకటించిన సెమిస్టర్ 5 ఫలితాలలో ఎన్.ఎస్.వి. విద్యార్థులు విశ్వవిద్యాలయం టాపర్ గా నిలిచారు. ఇందులో బా గంగా



సాంఖ్యక శాస్త్రం విభాగంలో యెల్లేశ్వరం అక్షయ 9.42 ఎస్ జి పి ఏ, బి .కామ్ విభాగం లో నిషిత 9.1 ఎస్ జిపి ఏ తో ప్రథమ స్థానంతో పాటు 22 మంది విద్యార్థులు 9.0 పైన ఎస్జిపిఏ సాదించారు. ఎన్.ఎస్.వి. కళాశాలలో ఓవరాల్గా 86% ఉత్తీర్ణత సాదించి విశ్వవిద్యాలయం టాపర్ గా నిలిచిన కళాశాల ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలలు. ఈ సందర్భంగా ఈ ఎన్.ఎస్.వి. కళాశాలల డీన్ గోపు మునీందర్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ సర్టిఫికేట్ తో పాటుగా ఉద్యోగ సాధనే లక్ష్యంగా మరియు ఉన్నత చదువుల పైనా అవగాహనతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ ఫలితాలు లెక్చరర్ల కృషి వల్లనే సాధ్యమైందని డిగ్రీ సర్టిఫికెట్ తో పాటుగా గవర్నమెంటు ఉద్యోగం సాధనకై కావలసిన అర్థమెటిక్ రీజనింగ్ లాంటి ప్రత్యేక తరగతులు కూడా నిర్వహించడం ద్వారానే ఎన్.ఎస్.వి. విద్యార్థులు కార్పొరేట్ ఉద్యోగాలు సాధించగలుగుతారు అని తెలిపారు. యూనివర్సిటీ టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలుపుతూ మునుముందు అత్యుత్తమ స్థానంలో నిలిచి జగిత్యాల జిల్లా కే మంచి పేరు తెచ్చేవారుగా ఎదగాలని స్వర్గీయ నవీన్ రెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా ఎన్ ఎస్ వి విద్యార్థులు అధ్యాపక బృందం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్వీ డిగ్రీ కళాశాలల ఛైర్మన్ మోహన్ రెడ్డి, డైరెక్టర్ సుగుణ నవీన్ రెడ్డి, డీన్ మునీందర్ రెడ్డి , మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏ.ఓ శంకరయ్య మరియు అధ్యాపక బృందం విద్యార్థులని అభినందించారు.



## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**గంగాధర మార్చి 24 (ప్రజామంటలు):** బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 28,29 న సీఐటీయూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుడికందుల సత్యం అన్నారు. ఈరోజు గంగాధర మండలంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు యు శ్రీనివాస్‌తో కలిసి సమ్మె పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గుడికందుల సత్యం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే విధంగా 4 లేబర్ కోడ్ తీసుకువచ్చిందని, దీనిమూలంగా కార్మికులు సంఘాన్ని పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును, కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. కార్మికులను, రైతులను, ప్రజల ను దోచి కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా బిజెపి ప్రభుత్వము, మోడీ వ్యవహరిస్తున్నారని కార్మికులు అందరూ ఏకమై దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతో మోడీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హామాలి యూనియన్ నాయకులు బి. రాజేశం, ఉగ్గరీ లస్మయ్య, స్కూల్ వ్యాన్ డ్రైవర్ యూనియన్ జిల్లా కార్యదర్శి తాళ్ల కిషన్, నాయకులు తిరుపతి, కనకయ్య, శంకర్ ఆంజనేయులు, సత్తయ్య, బీరయ్య, శంకరయ్య , మల్లేశం రవి, అనిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటం

**హుస్నాబాద్ మార్చి 24 (ప్రజామంటలు):** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు నారగోని పురుషోత్తం ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం చేస్తున్నామని సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు చింతలపల్లి బాపురెడ్డి అన్నారు. గురువారం హుస్నాబాద్ సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి తెలంగాణ జర్నలిస్టు



అసోసియేషన్ సమావేశంలో బాపురెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టులు అందిరికీ ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాజేందర్ మాట్లాడుతూ సమాచార సేకరణలో జర్నలిస్టులు అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు తమ వంతు సహకారాన్ని పాత్రికేయులకు అందించాలని కోరారు. సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్న జర్నలిస్టులపై దాడులు కొనసాగుతున్నాయని, వీటిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెడుతున్నామని, ప్రభుత్వం జర్నలిస్టుకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు జర్నలిస్టులు టీజేఏ సభ్యత్వం స్వీకరించారు. హుస్నాబాద్ నియోజకవర్గం ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంపై సమీక్షించారు. హుస్నాబాద్ డివిజన్ నుంచి ఎండీ ఆదిల్ పాషా, ఎండీ అక్రంలను టీజేఏ జిల్లా కమిటీలోకి తీసుకునేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా ఉపాధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి గుడికందుల మహేందర్, హుస్నాబాద్ నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బానోతు హన్మంతు, ఎండీ. ఆదిల్ పాషా తోపాటు పలువురు జర్నలిస్ట్ మిత్రులు పాల్గొన్నారు.

## అమ్మ జ్ఞాపకం (కవిత)

ఊహలు ఉయ్యాలలూగే
ఆశలు పల్లకి పై ఊరేగె
ఆశయాలు ఆవిరైపోయెనా

భావాలకు బాషరాక
లోలోనె బాధపడే
కన్నీరు కావ్యాలు రాస్తుంటే
శోఖం సముద్రమయేనా

ఎర్ర కల్వపూలు కడలి కెరటాలపై కలవర పడుచున్నవి
కవి హృదయం కల్లోలమౌతున్నది కలం కన్నులు ఎర్ర బడుచున్నది
ఈనేలపై నెత్తురు కారుతున్న వేలనా
వోయిలు తిరుగబడుచున్నవి
తెల్లతెల్లవారు తెల్లవారుజామున
పొద్దు పొద్దున్నే సూర్యుడు వొచ్చి
అమ్మను నిద్రలేపంగ

పగటి వెన్నెల్లో జాబిలమ్మొచ్చి అమ్మకు ముచ్చట చెప్పంగ
సందే పొద్దుకాడ చంద్రుడు అమ్మను చూసి చినబోయే నెందుకో

కన్ను మూసిన అమ్మను
తొంగి సూసిన నెలవంక గుండె బరువెక్కినా
నింగి దుఃఖించేనా



భూతల్లి ఒడిలోన భద్రంగా
నిద్రిస్తున్నవా అమ్మ
నీ చేతి గోరుముద్దలు
లేక గోల్లుమంటుంది ఇల్లంతా అమ్మ

నీ తియ్యని మాటల శబ్దం
వినబడక తల్లడిల్లుతున్న
నీ తనయుడనే అమ్మ

మా కంటి వెలుగుల
ఇంటి వెన్నెల చీకటైంది
నేను ఎట్లా తెలపను అమ్మ

పీడిత జనచైతన్యంకై
నీ రక్తం ప్రజాపక్షమై
అక్షరం మొలకలను
మహా వృక్షములను చేయ
యుద్ధం చేస్తోంది నీ కలం, గళం

తల్లి నీవిచ్చిన జ్ఞానమే
భవిష్యత్తు తరాలకు భరోసా అయ్యి
బాసటగా నిలుస్తుంది తరం తరం..
నిరంతరం.

రచన:
కన్నారపు పరశురాములు
జనగామ.

# రైతుకు మద్దతుగా 'కేంద్రంపై మహా ఉద్యమం'

### నాడు రోడ్డెక్కి ఉద్యమించి తెలంగాణ సాధించుకున్నాం
### అదే స్ఫూర్తితో కేంద్రంపై పోరాడి రైతాంగానికి అండగా నిలుద్దాం

**హుస్నాబాద్ మార్చ్ 24 (ప్రజామంటలు:** హుస్నాబాద్ పట్టణంలో నియోజకవర్గ టీఆరెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం గురువారం శుభమ్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ దండు తరలి





వచ్చారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసే వరకు ఉద్యమించాలని, నాడు తెలంగాణ ఉద్యమం స్ఫూర్తిగా రైతులకు మద్దతుగా మరో ఉద్యమానికి సిద్ధం కావాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ ఎం సుధీర్ కుమార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. నియోజకవర్గం పరిధిలోని హుస్నాబాద్ పట్టణం, మండలంతో పాటు అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, వేలేరు మండలాలలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున గులాబీ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ, కేంద్రం ధాన్యం కొనుగోళ్ల విషయంలో ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని దుయ్యబట్టారు. హర్యానా, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాల్లో ఒక నీతి ఉంటే తెలంగాణాలో, ఇతర రాష్ట్రాల్లో రైతాంగానికి నష్టం చేసే విధంగా వ్యవహరిస్తోందని, అంబానీ ఆదానీలకు మేలు చేయడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం తెలంగాణాలో పంట కోతల దశలో ఉందని కేంద్రం వెంటనే స్పందించి తన వైఖరి మార్చుకుని ధాన్యం కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేసారు. తెలంగాణాలో ప్రాజెక్టుల నిర్మాణం ఫలితంగా సేద్యం పెరిగిందని, అలాగే రైతులు ఎక్కువగా వరి పంటను సాగు చేస్తున్నారని, గతంలో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తే.. కేంద్రం తీసుకునేది, కానీ కేంద్రం నిర్ణయం కారణంగా రైతులు నష్టపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 161 గ్రామపంచాయతీలు ఉన్నాయని, ఒక మున్సిపాలిటీతో పాటు ఏడు మండలాలు ఉన్నాయని, అన్ని గ్రామపంచాయతీల్లో, మండల పరిషత్, జిల్లా పరిషత్ లలో కేంద్రం ధాన్యం కొనుగోలు చేయాలనీ తీర్మానాలు చేసి ఈ నెల 30 లోపు పోస్టు లేదా కొరియర్ ద్వారా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి పంపించాలని ఎమ్మెల్యే సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. అలాగే రైతు సమన్వయ సమితుల ఆధ్వర్యంలో నల్ల జెండాలతో గ్రామగ్రామాన నిరసన తెలపాలని కోరారు. నిధులు, నీళ్లు, నియామకాల్లో అన్యాయం జరుగుతోందని తెలంగాణ ఉద్యమం కేసీఆర్ నాయకత్వంతో మొదలైందని, కేసీఆర్ తెలంగాణ కల సాకారం చేసి నిధులు, నీళ్లు, నియామకాలు వంటి అంశాల్లో ప్రజలకు, రైతులకు న్యాయం చేసారని తెలిపారు. కానీ కేంద్రం సామాన్యులకు, నిరుపేదలకు చేసింది ఏమి లేక పోగ పెట్రోలు, గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిందని విమర్శించారు.

ఇటీవలే 80 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలనీ తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, మరో 11 వేల కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు నిర్ణయించిందని తెలిపారు. 30 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలకు కూడా వస్తోందని తెలిపారు. రైతాంగానికి ఎన్నో పథకాలు సి ఎం కేసీఆర్ గారి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసి చూపించిందని అన్నారు.

## అసౌకర్యాలకు నిలయం చౌడారం మోడల్ స్కూల్

### తాజా కూరగాయల ఊసే లేదు

**జనగామ మార్చి 24 (ప్రజామంటలు):** జనగామ జిల్లా చౌడారం మోడల్ స్కూల్‌లో అనేక అసౌకర్యాలు రాజ్య మేలుతున్నాయని ఎన్ఎస్‌యుఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ అన్నారు. గురువారం మోడల్ స్కూల్ పర్యవేక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు. స్కూల్ దగ్గర అబ్బాయిల ఆకతాయి చేష్టలకు అమ్మాయిలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అమ్మాయిల జీవితాలతో మోడల్ స్కూల్ యాజమాన్యం చెలగాటమాడుతున్నారని అన్నారు. దూరం అనే దానితో 16 మంది ఆడ పిల్లలని ఒకే ఆటోలో పరీక్షలకు పంపుతున్నారని, ఎందుకిలా అని అడిగితే ప్రభుత్వ అధికారులు చెప్పింది చేస్తామని బాధ్యతరహితంగా సమాధానాలు చెబుతున్నారని ఆరోపించారు. నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పుకొని తిరుగుతున్న విద్యావంతులు ఇంటర్ అమ్మాయిలను బేకరీల వెంట తిప్పుతున్నారని అడిగితే వారితో పంపిస్తే సేఫ్టీ అంటున్నారని ఒకటికి ఒకటి పొంతన లేని సమాదానము చెపుతున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, మన ఊరు మన బడి అనే కార్యక్రమం చేపట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు తప్ప ఒక్క పాఠశాల బాగు చేసినట్లు ఎక్కడ కనపడట్లేదని అన్నా రు. మధ్యాహ్న భోజన పథకం ఎవరికో కాంట్రాక్ట్ ఇచ్చి ప్రభుత్వ దనాన్ని దోచేస్తున్నారని అన్నారు. మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో మరి దారుణమైన పరిస్థితి ఉందని, కూరగాయలు తెచ్చే కాంట్రాక్టర్ ఎప్పుడో ఒకసారి వేసే కూరగాయలు వండి పెడుతున్నారని, తాజా కూరగాయల ఊసేలేదని అన్నారు. బియ్యం బస్తాలు సగం సగం ఓపెన్ చేసి పెట్టి మిగిలిన వాటిని ఎవరు తీసుకెళున్నారో కూడా తెలియని దుస్థితి దాపురిం చిందని అన్నారు. 9



సంవత్సరాల నుండి దాదాపు 400 మంది విద్యార్థులకి ఒక్క పి.ఇ.టి. కూడా లేరని, చుట్టు పక్కల నుండి వచ్చే విద్యార్థులకి బస్ సౌకర్యం లేక 15 కి.మీ. ఇబ్బందులు పడుతున్నారని, కనీస అవసరాలు వాటర్ ప్యూర్ పై లేక సంవత్సర కాలంగా బాధపడుతున్నారు. ఈ విషయాన్ని జనగామ డి.ఇ.ఒ తెలిపామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి విద్యార్థుల భవిషత్తు కోసం ఏర్పాటు చేసిన హాస్టల్స్ ప్రభుత్వ విద్యా వ్యవస్థలను బాగు పడేలా చేయాలన, వేలకు వేలు రూపాయల జీతం తీసుకుంటు విద్యార్థులని పట్టించుకోని వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, మహేష్, సూర్య, వినోద్ పాల్గొన్నారు.

## ధర్మపురిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**జగిత్యాల మార్చి 24 (ప్రజామంటలు):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ మహమ్మద్ అక్రం మాలిక్ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు



ధర్మపురి క్యాంపు కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ధర్మపురిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చొరవ చూపాలని విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ విద్యకు దూరమవుతూ జగిత్యాల జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది వెల్గటూరు గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రీ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు అందుబాటులో లేవని జిల్లాలోనే అత్యధిక విద్యార్థుల సంఖ్య ఉన్న వెలగటూర్ పాఠశాల ఉంటే మండల కేంద్రంలో దాన్ని ఆనుకొని కుమ్మరి పల్లి మోడల్ స్కూలు ఉన్నప్పటికీ హాస్టల్ విద్య అనేది విద్యార్థులకు అందని ద్రాక్ష అలాగే మిగిలిపోయింది. బుగ్గారం మండల కేంద్రంలో గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లకు గురుకుల పాఠశాలకు గూడూలు నిర్మించాలని, అద్దె భవనాల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం మైనార్టీ గురుకుల పాఠశాలలో 5, 6, 7 తరగతులకు భౌతికంగా ఇప్పటికే ఎటువంటి క్లాసులు కూడా జరగడం లేదని విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ బుగ్గారం లో జూనియర్ కాలేజీ మినహా మిగతా సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## చీమల దండులా కదులుతం
# మా హక్కులని సాధించుకుంటాం

**కరీంనగర్ మార్చి 24( ప్రజామంటలు):** బీసీల హక్కుల సాధనకు ఈనెల 28న చీమల దండులా కదిలి బీసీల హక్కుల్ని సాధించుకుంటామని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్



జక్కని సంజయ్ కుమార్ అన్నారు, పలు డిమాండ్ల సాధనకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో 5 రోజుల పాటు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా, పార్లమెంట్, కేంద్ర మంత్రుల నివాసాల వద్ద నిరసనలు నిర్వహిస్తామని, తెలంగాణ భవన్ లో బీసీల సభ నిర్వహిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీసీ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.... జన గణనలో కుల గణన చేపట్టాలి. చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి. కేంద్ర బడ్జెట్ లో బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ ఏర్పాటు చేయాలి. బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రభుత్వం లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి. ఉద్యోగుల ప్రమోషన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి. విశ్వవిద్యాలయాలకు, పరిశోధన విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్టడీ ఫండ్ ను వెంటనే విడుదల చేయాలి. పార్లమెంట్ పరిధికి ఒక కళాశాల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలి. కేంద్రీయ విద్యాలయాలు, కస్తూర్బా పాఠశాలలలో పనిచేసే ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి శ్రీమంతుల శ్రీనివాస్, బీసీ యువజన సంఘం జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు ఎర్ర బాలకృష్ణ, బీసీ విద్యార్థి సంఘం మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జి వరాల అనిల్, బీసీ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షులు కాల్వ అజయ్, ఉపాధ్యక్షులు గోస్కుల సంతోష్, నాయకులు సిందే అభిలాష్, పరకాల సాయి రామ్ పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గ్రామస్థాయిలో పోరాడాలి : మంత్రి గంగుల

**కరీంనగర్ మార్చి 24 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో తెరాసా పార్టీ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టే కార్యక్రమాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మంత్రి గంగుల కమలాకర్ ఢిల్లీనుంచి లైవ్ లో జూమ్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన పలు తీర్మానాలు ప్రవేశ పెట్టారు. పంజాబ్ తరహా తెలంగాణలో ప్రతి గింజను కేంద్రమే కొనుగోలు చేయాలి, బియ్యం కాదు, ఈ యాసంగి ధాన్యం మొత్తం కేంద్రం తీసుకోవాలి, ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానించాలి, సాగునీటి ప్రాజెక్టులపై ఆంక్షలను ఎత్తివేయాలి, మోటార్లకు మీటర్లు బిగించే కుట్రలను ఆపేయాలి, కేంద్ర వైఖరిని నిరసిస్తూ గ్రామ స్థాయి నుంచి ఉద్యమాలు, వరసగా 26న గ్రామ, 27న ఎంపీపీ, 30న జిల్లా పరిషత్‌ల తీర్మానాలు, సిఎం పిలుపుతో పాటుగా, రైతాంగాన్ని కూడగడుతూ, తెలంగాణ ఉద్యమ తరహా శాంతియుత పోరాట పంథా కొనసాగించాలి. తెరాసా జిల్లా అధ్యక్షుడు శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ కరీంనగర్ చైర్మన్ జీవి రామకృష్ణ రావు మాట్లాడుతూ.... తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం చుపెడుతున్న సవితి ప్రేమ, మరియు తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, జడ్పి చైర్పర్సన్ కనుముళ్ళ విజయ, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, ఎంపీపీ లు, జడ్పీటీసిలు, కార్పొరేటర్లు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## దళితుల ఆర్తిగా అభ్యున్నతికి దళిత బందు
### - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మార్చి 24 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ ఎస్వీఎల్ఆర్ గార్డన్ లో నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ స్థాయి దళిత బంధు లబ్దిదారుల అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. దళితుల ఆర్థిక అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే



అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్వీఎల్ఆర్ గార్డన్ లో నియోజకవర్గం స్థాయి దళిత బంధు లబ్ధిదారుల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దళిత బంధు పథకం దళితుల ఆర్థిక అభివృద్ధికి ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని, దళిత బందు దళితులకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందని, ఎంపికైన అభ్యర్థులు నిబద్ధతతో దూరదృష్టితో కష్టపడి పనిచేసి విజయం సాధించి విజయం సాధించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ పథకంలో లబ్ధి దారులకు పూర్తి స్వేచ్ఛ ఉందని వారికి నచ్చిన యూనిట్లను ఎంపిక చేసుకొని కుటుంబ సభ్యుల సహకారం తీసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి దళితులకు కల్పించిన గొప్ప అవకాశం అని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ములసాపు లక్ష్మి, రాయికల్ మున్సిపల్ ఛైర్మెన్ మోర హన్మాండ్లు, జెడ్పీటీసీ మహేష్, ఆర్డీఓ మాధురి, ఎస్సి కార్పొరేషన్ ఈడి లక్ష్మినారాయణ, మున్సిపల్ కమిషనర్ స్వరుప రాణి, ఎంపిడిఓ లు రాజేశ్వరి, స్వరుపరాణి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట ఎస్.టీ.యూ. నిరసన, వినతి పత్రం

**జగిత్యాల మార్చి 24 (ప్రజామంటలు):** 317 జి.ఓ. కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరికీ న్యాయం చేకూర్చేలా ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలనీ కోరుతూ గురువారం ఎస్.టీ.యూ. అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు..అనంతరం కలెక్టర్ జి. రవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ....అప్పీళ్లకు అవకాశం కల్పించి ఇప్పటి వరకు న్యాయం చేయకపోవడం శోచనీయం అన్నారు. వెంటనే అప్పీళ్లను పరిష్కరించి స్థానికత కోల్పోయిన వారికి భవిష్యత్తులో ఏర్పడే ఖాళీలలో సీనియార్టికి భంగం కలగకుండా వారికి తిరిగి అవకాశం కల్పించేలా జి.ఓ.




ని సవరించాలనీ డిమాండ్ చేశారు. స్పౌస్ బదిలీల్లో బ్లాక్ చేసిన 13 జిల్లాల ఖాళీలను తెరిచి అవకాశం ఇవ్వాలి. మ్యూచువల్ బదిలీలు ఆలస్యం చేయడం తగదు. ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా ఈ వేసవి లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి. పదోన్నతుల ద్వారా ఏర్పడ్డ ఖాళీలను నియామక ప్రక్రియ ద్వారా వెంటనే భర్తీ చేసి పాఠశాల విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజోజీ భూమయ్య, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, మచ్చ శంకర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, జిల్లా, మండల నాయకులు మంజునాథ, గంప కిరణ్, శివరామకృష్ణ, నరేష్, శ్రీనివాస్, రాజేశ్వర్, అశోక్, నంధ్యానాయక్, దశరథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో టిఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం

**మెట్ పల్లి మార్చి 25 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. దీనిలో భాగంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై వ్యతిరేకత తో వడ్లు కొనుగోలు చేయడం లేదని దానిని కొనుగోలు చేసేంత వరకు టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిరసనలు నియోజకవర్గం అన్ని మండలం మండలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పై నిరసనలు వ్యక్తం చేయాలని కచ్చితంగా వడ్లు కొనుగోలు చేయాలని పంజాబ్ రాష్ట్రంలో ఏ విధంగా కొనుగోలు చేస్తున్నారో అదేవిధంగా మన తెలంగాణలో కూడా వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అత్యధిక పన్నులు కేంద్రానికి పోతున్నాయని కేంద్ర ప్రభుత్వం మన నిధులు తో వేరే రాష్ట్రానికి అభివృద్ధి పనులకు నిధులు పోతున్నాయని అయిన తెలంగాణ రాష్ట్రంపై చిన్నచూపు చూస్తుందని దీనిని



తెలంగాణ నుండి ఢిల్లీ వరకు కేంద్ర ప్రభుత్వానికి నిరసనల సాంకేతికం వెళ్లాలని నియోజకవర్గ అన్ని మండల కేంద్రాల్లో నిరసన వ్యక్తం చేయాలని కేసీఆర్ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన నిరసనలు వ్యక్తం చేయాలని ముఖ్య కార్యకర్తలతో అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్యనారాయణ, ఎంపీపీ జెడ్పిటిసి లు, సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, గ్రామ రైతు సమితి అధ్యక్షులు, ఏఎంసి చైర్మన్లు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com